ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 19TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 173 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 173 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఉత్తమ్ తండ్రి పురుషోత్తం రెడ్డికి సిఎం నివాళి



## దసరా ప్రయాణికులకు శుభవార్త


### 7,754 స్పెషల్ బస్సులను నడపనున్న ఆర్టీసి



**హైదరాబాద్,సెప్టెంబర్18:**
దసరా, బతుకమ్మ పండుగల సీజన్ సమీపిస్తుండటంతో, సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు సర్వీసులను నడపాలని నిర్ణయించింది. ప్రజల ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా మార్చడమే లక్ష్యంగా ఆర్టీసీ ఈ చర్యలు చేపట్టింది. ఈ పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని సులభతరం చేయడానికి, టీ-జీఎస్ఆర్టీసీ సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2

## ఎదురెదురుగా రెండు ఆటోలు ఢీ

### ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం



## ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు


- -ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
- -ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
- -కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య
- -పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ




**న్యూఢిల్లీ,సెప్టెంబర్18:**
కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

### 21 వేయి స్తంభాల గుడిలో తొలి బతుకమ్మ గిన్నిస్ బుక్‌లో చోటు దక్కేలా సంబరాలు మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి



## మరోమారు నగరంలో భారీ వర్షం

### లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వరదనీరు వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు



## నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

### నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్




## అసెంబ్లీ ఎన్నికలు కాదు.. జూబ్లీహిల్స్ గురించిమాట్లాడు

### పార్లమెంటులో ఎన్ని సీట్లు వచ్చాయో లోకల్ బాడీలోనూ అంతే కెటిఆర్ విమర్శలపై భగ్గుమన్న మంత్రిపొంగులేటి



**ఖమ్మం,సెప్టెంబర్18:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా.. త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కేటీఆర్ ఆలోచించాలని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బచ్చాగాడిని పెట్టి గెలిపిస్తా అంటూ కేటీఆర్‌కి పొంగలేటి సవాల్ విసిరారు. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు- వచ్చాయో.. స్థానిక ఎన్నికల్లో కూడా అంతే సీట్లు- వస్తాయని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఖమ్మం రూరల్ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి మళ్లీ ఎలా గెలుస్తారో చూద్దాం అని అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఎంత కష్టపడుతున్నారో

## సీఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ



# నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

న్యూఢిల్లీ,సెప్టెంబర్18: నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు- మోదీ వెల్లడించారు. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటు-ను రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు- ఆయన ప్రకటించారు.

# దసరా ప్రయాణికులకు శుభవార్త

వరకు ఏకంగా 7,754 స్పెషల్ బస్సులను నడపనుంది. ఈ బస్సులలో, 377 సర్వీసులకు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడింది. దీంతో ప్రయాణికులు ఇంటి నుంచే తమ టికెట్లను బుక్ చేసుకోవచ్చు, తద్వారా కౌంటర్ల వద్ద నిరీక్షణ తప్పించుకోవచ్చు. సెప్టెంబర్ 30 న సద్దుల బతుకమ్మ , దసరా రోజు రోజుల్లో సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది. ఈ రద్దీని తట్టుకోవడానికి ప్రధాన బస్టాండ్ల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులోకి వస్తాయి. అలాగే, పండుగలు ముగిసిన తర్వాత తిరిగి నగరానికి వచ్చేవారి సౌకర్యార్థం అక్టోబర్ 5, 6 తేదీల్లో కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఈ ప్రత్యేక బస్సుల ద్వారా, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. అదనపు ఛార్జీలు లేకుండానే సాధారణ బస్సుల టికెట్ ధరలకే ఈ సేవలు లభ్యం అవుతాయి. దసరా పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ఊరెళ్లే ప్రయాణికులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. మరిన్ని వివరాల కోసం టీ-జీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా సమీపంలోని బస్టాండ్‌లో విచారించవచ్చు.

# సీఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

హైదరాబాద్,సెప్టెంబర్18: భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీ-ష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ- హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి హాజరయ్యారు. విద్య, సాంకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- బ్రిటిష్ హైకమిషనర్ సీఎంకు వివరించారు. యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్‌ను కో ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు అంగీకరించారు.

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు- ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు- తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. కాంగ్రెస్ బూత్‌ల నుంచి ఓట్లు- తొలగించారని వివరించారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు బలమైన ఓటు- బ్యాంక్ ఉన్న బూత్‌ల నుంచి వేలాది ఓట్లు తొలగించినట్లు- వెల్లడించారు. వేరే రాష్ట్రాల ఫోన్ నెంబర్లు, నకిలీ లాగిన్‌లు ఉపయోగించి ఓటర్ పేర్లు తొలగించారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ఉపయోగించారని స్పష్టం చేశారు. ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారతదేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షానికి ఓటు- వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100 శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను. ప్రజాస్వామ్య పక్రియను ప్రేమిస్తున్నాను. నేను ఆ పక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు- తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు. గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతాంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీయజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.

# మరోమారు నగరంలో భారీ వర్షం

హైదరాబాద్,సెప్టెంబర్18: నగరంలో మరోసారి భారీ వర్షం అతలాకుతలం చేసింది. బుధవారం రాత్రికురిసిన వర్షం నుంచి తేరుకోక ముందే గురువారం సాయంత్రం ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యార్థులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఐటీ- కారిడార్‌తో పాటు- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరికొన్ని గంటలపాటు- వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చేందుకు అవకాశముండడంతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్, ఎర్రగడ్డ, యూసఫ్‌గూడ, అమీర్‌పేట, బోరబండ, చార్మినార్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

# అసెంబ్లీ ఎన్నికలు కాదు.. జూబ్లీహిల్స్ గురించిమాట్లాడు

అందరికీ తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు వాళ్లకు కనిపించనిది, వినిపించనిది.. ప్రతిపక్షంలో కనిపిస్తుంది అంటే విడ్డూరం, హాస్యాస్పదంగా ఉంది. విభజన సమయంలో రాష్ట్రాన్ని ఇచ్చిన ప్రధాన పార్టీ కాంగ్రెస్. నాడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింది. మా ప్రభుత్వం పేదోళ్లకు సంక్షేమ పథకాలు ఇస్తుంటే కొంతమంది విషం కక్కుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే మీకు కడుపు మంట ఎందుకని పొంగులేటి అన్నారు. కమిషన్‌లు వచ్చే కాళేశ్వరం కట్టాలను కున్నారు కానీ.. పేదోడికి డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఎందుకు అనుకోలేదు. పేదోడికి ఇల్లు కట్టించి ఉంటే మీకు నేడు ఈ పరిస్థితి ఉండేది కాదు. పాముకు కోరల్లో మాత్రమే విషం ఉంటే.. మీకు ఒళ్ళంతా విషం ఉంటుంది. రెండు పర్యాయాలు మీకు బుద్ధి చెప్పారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మీకు బుద్ధి చెప్పాలని పొంగులేటి ఫైర్ అయ్యారు. మీ కుటుంబ సమస్యను రాష్ట్ర సమస్యగా చిత్రీకరించే యత్నం చేస్తున్నారు. మీ సోదరిమణి సమస్య, మీ బిడ్డ సమస్య ను మా సీఎం రేవంత్ రెడ్డికి అంటగట్టే యత్నం చేస్తున్నారు. మొన్న ట్విట్టర్ టిల్లు ఏదో మాట్లాడుతున్నాడు. మూడున్నర సంవత్సరాల తర్వాత ఎన్నికల గురించి కాదు మాట్లాడేది.. ప్రస్తుతం ఏం జరుగుతుందో తెలుసుకో. మీ పార్టీ శాసన సభ్యులు ఆరోగ్యం బాగాలేక చనిపోయారు, దానికి 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. మీకు ఉన్న పరిజ్ఞానం, గురించి నేను మాట్లాడను. కేటీఆర్.. ముందుగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలిచి చూడు. బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా, ఫారిన్ వెళ్తావా చూడాలి. జూబ్లీహిల్స్ ఎన్నిక తర్వాత మీ పార్టీ స్థానం ఏంటో చూడు నాయన ట్విట్టర్ టిల్లు. మీ దయ దాక్షిణ్యాలతో ఎవరు బిఫామ్ తీసుకోలేదు. మీ నాయన మూడు సార్లు వచ్చి ముక్కు నేలకు రాసినా ఏమి చేయలేకపోయాడు, నువ్వెంత బచ్చాగాడివి. కాంగ్రెస్ పార్టీ అంటే ఆషామాషీ పార్టీ కాదు, ఇచ్చిన మాట కోసం నిలబడి నెరవేర్చే పార్టీ. ఈ పార్టీలో ఏ ఒక్కరు తప్పు చేయరు. తల కిందులూ పెట్టిన పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు- వచ్చాయో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే సీట్లు- వస్తాయని పొంగులేటి అన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

హైదరాబాద్,సెప్టెంబర్18: బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి అని, ప్రకృతిని గౌరవించడం, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగలో పెద్దఎత్తున పాల్గొని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ పండుగ సంబరాలు జరుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీన వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల ఆలయం వద్ద బతుకమ్మ సంబరాలు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు.

బతుకమ్మ పండుగ బాధల నుంచి పుట్టిందని చరిత్రలో ఉందని వివరించారు. కొత్తగా కవులను, రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కూడా మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు- చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. బతుకమ్మ పండుగ చేసుకున్న తర్వాత చెరువులో వదలాలని...అందుకు తగిన ఏర్పాట్లు- చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ పండుగపై అవగాహన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశం అందరూ కలిసి ఆత్మీయంగా చేసుకోవాలని. ఇది వ్యక్తుల కార్యక్రమం కాదు అందరి పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొందరు బతుకమ్మ పండుగను రాజకీయం చేశారని టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వివిధ రకాల పాటలతో బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. మొదటిరోజు చేసుకునే ఎంగిలి పువ్వు బతుకమ్మ దగ్గరి నుంచి చివరి సద్దుల బతుకమ్మ వరకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ శ్రేణులు ముందుకు వెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగపై కొన్ని అపోహలు ఉన్నాయని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగ.. తెలంగాణ సంప్రదాయమని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో బతుకమ్మ కుంట బతుకమ్మ కోసం మళ్లీ వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# జిఎస్టీ సంస్కరణలు స్వాగతీస్తూ అసెంబ్లీ తీర్మానం

అమరావతి,సెప్టెంబర్18: జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఇది పేదలకు పెద్ద ఊరట కలిగించే అంశంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు. జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు. గతంలో డబ్బులు లేనప్పుడు ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు. ఎవరైతే సంపద సృష్టించలేరో వారికి సంక్షేమం ఇచ్చే అర్హత లేదని చమత్కరించారు. జీఎస్టీ స్లాబ్‌లలో మార్పు వస్తే ఇబ్బందులు వస్తాయని.. ఆదాయం తగ్గుతుందని ఆర్థిక శాఖ అధికారులు తనకు మొదట చెప్పారని గుర్తుచేశారు. అయితే వారితో దేశమే తొలి ప్రాధాన్యమని .. దాని తర్వాతే ఆదాయమని తాను చెప్పానని అన్నారు. ముందు ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు- చెప్పారు. ఐదు టైర్ల స్లాబ్‌ల నుంచి 2 స్లాబ్‌లకు జీఎస్టీని మార్చడం వల్ల 140 కోట్ల మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈసారి అన్ని పండుగలు ఘనంగా చేసుకునే అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. గతంలో సంక్రాంతికి కానుక ఇచ్చామని... ఈరోజు జీఎస్టీ సవరణలతో 12 శాతంలో ఉన్న వారు సున్నా శాతం జీఎస్టీ కిందకు వచ్చేస్తారని తెలిపారు. కొంతమందే ఇలాంటి జీఎస్టీ సవరణలు చేయగలుగుతారని... అలాంటి వారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుంటారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 11 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నిర్ణయాలు చూస్తే ట్యాక్స్ పేయర్స్ 130 శాతం మంది పెరిగారని వివరించారు. జీఎస్టీ బిల్లులు 207 శాతం పెరిగాయని... ఈరోజు రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం జీఎస్టీ ద్వారా వస్తోందని వెల్లడించారు. అన్ని రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారని తెలిపారు. ఇంకా కొంచెం కష్టపడితే డబుల్ డిజిట్స్ సాధించే ఏ-కై-క దేశం భారతదేశమే అవుతుందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ వల్ల రూ.2లక్షల కోట్లు- జనరేట్ అవుతుందని వివరించారు. ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుందని అన్నారు. ట్యాక్స్ , ఉద్యోగాలు, ఆదాయం ఇలా ఒకదానికి ఒకటి ఆధారపడి ఉండి ఆర్థిక వ్యవస్థకు బూస్ట్‌గా తయారు అవుతాయని చెప్పుకొచ్చారు. ఈ బెనిఫిట్‌ను డబుల్ ఇంజన్ సర్కార్ ఎలా ఉపయోగపడుతుందో ప్రజలకు చెప్పాలని సూచించారు. నిత్యావసరాలు చాలా వరకూ బెనిఫిట్ లభిస్తుందని పేర్కొన్నారు. కార్లు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు 28 నుంచి 18శాతం జీఎస్టీ తగ్గుతుందని.. దీంతో మధ్యతరగతి వారు కూడా ఏసీలు వినియోగించడానికి ముందుకు వస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఎదురెదురుగా రెండు ఆటోలు ఢీ

మహబూబ్‌నగర్,సెప్టెంబర్18: ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరు మండలంలోని కొత్తమొల్గర సమీపంలో గురువారం మధ్యాహ్నం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండలానికి చెందిన ముగ్గురు ప్రయాణికులు ఆటోలో భూత్పూర్ వైపు వెళ్తున్నారు. ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ కొత్త మొల్గర సమీపంలో ఎదురుగా వస్తున్న మరో ఆటోను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో గట్టుకాడిపల్లి గ్రామానికి చెందిన సంపల్లి వంశీ (24), హైదరాబాద్‌కు చెందిన నర్సింహారెడ్డి (57) ఘటనా స్థలంలోనే మృతి చెందారు. దొంతికుంట తాండకు చెందిన పాత్లవత్ సక్రి (34) తీవ్రగాయాలపాలవ్వడంతో జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం

## పార్టీ మారడం,రాజీనామా చేయడం అంటూ రూమర్స్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ

నల్లగొండ,సెప్టెంబర్18: తనటే గిట్టని కొందరు వ్యక్తులు తన ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు, సామాజిక మాధ్యమాల ద్వారా అవాస్తవాలు వ్యాపింపజేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వదంతులను నమ్మొద్దని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. గుంటూరులో ఓ కార్యక్రమానికి వెళ్తూ.. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో కార్యకర్తలతో కలిసి ఆయన భోజనం చేశారు.

ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ప్రచారంపై స్పందించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతు న్నానని ఇలా రకరకాల వార్తలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, పార్టీని బలోపేతం చేసేందుకు కొన్ని సందర్భాల్లో నా అభిప్రాయాన్ని బహిరంగంగా చెప్పాను. అలా చెప్తే తప్పేంటి?ఇవాళ కూడా ఓ ప్రైవేటు- కార్యక్రమానికి గుంటూరు వెళు తుంటే.. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలవడానికి వెళ్తున్నానని వదంతులు సృష్టిస్తున్నారు. నా రాజకీయ భవిష్యత్ గురించి మీడియా సమావేశం పెట్టి చెబుతా, అప్పటి వరకు ఈ దుష్ప్రచారాలు నమ్మొద్దని తెలంగాణ సమాజాన్ని కోరుతున్నానని రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.తన పదవికి రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని లేదా కొత్త పార్టీ పెడుతున్నానని జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని ఆయన స్పష్టం చేశారు. మా కుటుంబం ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీ నేపథ్యమే ఉన్న కుటుంబం. నాకు కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే గౌరవం ఉంది. కానీ నాకు, మా కుటుంబానికి గిట్టని కొందరు వ్యక్తులు కావాలనే ఈ రకాల ప్రచారం చేస్తున్నారు. మా ప్రతిష్ట దిగజార్చేందుకే ఈ రూమర్లు సృష్టిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకే తన వ్యాఖ్యలు ఉంటాయని, తన రాజకీయ భవిష్యత్తుపై తాను చెప్పకపోతే ఇతరుల మాటలను ఎవరు నమ్మొద్దని ఆయన హితవు పలికారు.



# కొడుకు పెళ్లి రిసిప్షన్ రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

## రైతుల సంక్షేమంకోసం 2కోట్లు ఇవ్వాలని నిర్ణయం

## సిఎం రేవంత్‌ను కలిసి చెక్ అందచేసిన బత్తుల లక్ష్మారెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్18:

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఉదారత చాటుకున్నారు. రైతుల సంక్షేమం కోసం రెండుకోట్లు విరాళంగా ఇచ్చారు. దీనిని చెక్కు రూపంలో సిఎం రేవంత్ రెడ్డికి అందించారు. తన నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఆయన కుటుంబసభ్యులు విరాళం అందించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌ను లక్ష్మారెడ్డి కలిసి రూ.2కోట్ల చెక్ అందజేశారు. లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందించాలని సీఎంను ఆయన కోరారు. ఇటీవల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు సాయి ప్రసన్న వివాహం జరిగింది. మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే భావించారు. కానీ రిసెప్షన్‌ను రద్దు చేసుకుని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేసేందుకు ఆయన ముందుకు వచ్చారు. దీంతో వెంటనే సిఎంకు చెక్కును అందించారు. లక్ష్మారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం అభినందించారు.

# బాపు చూపు సజీవం..!

- అనారోగ్యంతో మృతి చెందిన వృద్ధ రైతు
- తండ్రి చూపును బతికించేందుకు.. కార్నియాలు దానం చేసిన కొడుకులు
- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్నియాలు సేకరణ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:**
పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన పెంద్రు బుచ్చిరెడ్డి (77) అనే వృద్ధ రైతు ఆరోగ్యంతో గురువారం మృతిచెందాడు. బుచ్చిరెడ్డి చూపును బతికించేందుకు ఆయన కొడుకులు స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇద్దరు అందులకు చూపును ప్రసాదించేందుకు తండ్రి కార్నియాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే... పెంద్రు బుచ్చిరెడ్డికి భార్య భాగ్యమ్మ, కూతురు అల్లుడు రత్నమాల - మహేందర్ రెడ్డి, కొడుకులు కోడలు మైపాల్ రెడ్డి - వనిత, రఘుపాల్ రెడ్డి - లావణ్య తోపాటు మనమండ్లు, మనమరాళ్లు ఉన్నారు. అనారోగ్యంతో ఉన్న బుచ్చిరెడ్డి, గోదావరిఖని గౌతమ్ నగర్ లో నివాసం ఉంటున్న చిన్న కొడుకు రఘుపాల్ రెడ్డి దగ్గర ఉంటున్నాడు. గురువారం అపస్మారక స్థితిలో ఉన్న తండ్రిని హుటాహుటిన ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందారని వైద్యులు తెలిపారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా ఇద్దరికీ చూపును ప్రసాదించడానికి, తన తండ్రి కళ్ళను బ్రతికించుకునేందుకు పెద్దకొడుకు మహిపాల్ రెడ్డి తండ్రి నేత్రాలను దానం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పి వారిని ఇప్పించారు. అప్పటికే సదాశయ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న అవయవదానంపై అవగాహన కలిగి ఉన్న మహిపాల్ రెడ్డి తండ్రి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. విషయం తెలిసిన మమత ఆస్పత్రికి జనరల్



ఫిజీషియన్ డాక్టర్ టీ.వీ. రాజశేఖర్ రెడ్డి, లయన్స్ క్లబ్ రీజనల్ ఛైర్మెన్ కజంపురం రాజేందర్ వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసుకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన వాసు ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో, వారి స్వగ్రామమైన రామయపల్లిలో బుచ్చిరెడ్డి కార్నియాలను సేకరించేందుకు ఫౌండేషన్ జాతీయ ముఖ్య సలహాదారులు నూక రమేష్ ద్వారా తరలి వెళ్లారు. మృతుని నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు. నేత్రదాతకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విషాదంలో కూడా మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించడానికి, మృతుని నేత్రాలను సజీవంగా ఉంచేందుకు కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మచారి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి తదితరులు అభినందించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/సెప్టెంబర్-18(అక్షరం న్యూస్)**
తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు గురు వారం మండల విద్యాశాఖ కార్యాలయం లో వినతి పత్రాన్ని అందజేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని గ్యాస్ స్టవ్ ప్రభుత్వమే సప్లై చేయాలని ఉచిత సిలిండర్ అందించాలని వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంఈఓ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గొట్టే సంతోష తాడేపల్లి దేవలక్ష్మి నరసవ్వ వెంకటవ్వ రాజవ్వ దివ్య లక్ష్మీ నరసవ్వ, భారతి తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగం పేరుతో మోసం చేసిన సీపీఐ నాయకుడిపై చీటింగ్ కేసు నమోదు.

**హుస్నాబాద్/సిద్దిపేట (అక్షరం న్యూస్) సెప్టెంబర్ 18**
కుటుంబ కలహాలతో భర్తకు దూరంగా,తన తల్లి గారి ఇంటి వద్ద ఉంటున్న మహిళకు ఉద్యోగం ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి మోసం చేసిన వ్యక్తి పై హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు..హుస్నాబాద్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన వివాహిత మహిళ కుటుంబ కలహాలతో భర్తకు దూరమై తల్లిదండ్రులకు భారంగా ఉండలేక ఉపాధి కోసం వెతుక్కుంటుంటే తన అవసరాన్ని ఆసరాగా చేసుకున్న హుస్నాబాద్ కు చెందిన నిందితుడు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గడిపె మల్లేష్ నాలుగేళ్ళ క్రితం ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి ఇరవై వేలు అడగగా నమ్మిన బాదిత మహిళ రూ 15 వేలు ఇచ్చిందని అయితే డబ్బులు తీసుకున్న కొద్ది రోజులు పని ఐపోతుంది అని నమ్మబలికి, గత సంవత్సరం నుండి అసలు ఫోన్ స్పందించక పోగా కనిపిస్తే చూసి చూడనట్లు వెల్లిపోతున్నాడని తనకు న్యాయం చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు..గడిపే మల్లేష్ గతంలో కూడా నిజాయితీ పరుడైన ప్రభుత్వ ఉద్యోగిని డబ్బుల కోసం వేధిస్తే ఆ ప్రభుత్వ ఉద్యోగి ఆ బాధ భరించలేక 2 ఏళ్ల సర్వీస్ ను వదులుకుని రిటైర్మెంట్ తీసుకున్నడని,సీపీఐ పార్టీకి చెందిన ఒక జాతీయ నేత తన వెనక ఉన్నడన్న అండతో అనేక అక్రమాలకు,బ్లాక్ మెయిలింగ్ లకు పాల్పడి రియల్ ఎస్టేట్ వ్యాపారుల దగ్గర లక్షల్లో డబ్బులు వసూలు చేశాడని,తను చెప్పినట్లు వినకుంటే ఉద్యోగం తీపిస్తానని ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండేంట్ పై పలుమార్లు నీరాధారామైన ఆరోపణలు చేశాడని,హుస్నాబాద్ పట్టణంలో ఎవరైనా సొంత ఇల్లు కట్టుకుంటుంటే నిబంధనలు పాటించడం లేదని మున్సిపల్ అధికారులకు పిర్యాదులు చేసి స్టేట్మెంట్ లు ఇచ్చి మళ్ళీ వారితో సెటిల్మెంట్లు చేసుకుని డబ్బులు వసూలు చేసేవాడని,పేద ప్రజలు ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు లు కట్టుకుంటే తన అనుచరులతో దౌర్జన్యంగా నిర్మాణాల దగ్గరికి వెళ్లి అడ్డంకులు సృష్టించాడని,గడిపే మల్లేష్ పై ఫిర్యాదు చేసే బాధితులు జాతీయ నేత దగ్గరకు వెళ్లి తమ గోడు వెళ్లబోసుకున్న కూడా ఎలాంటి ప్రయోజనం లేదని,గడిపే మల్లేష్ తీరు వల్ల పార్టీ నష్టపోతుందని పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు బాధపడుతున్నట్టు తెలుస్తోంది.. ఆయన బాధితులు ఇంకా ఉన్నారని,ప్రజల కోసం పని చేసే సీపీఐ నాయకుడు ప్రజలను ఇబ్బంది పెట్టడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి..ఇదంతా జరుగుతున్న కూడా సీపీఐ పార్టీ నుండి ఎలాంటి స్పందన ఉంటుందో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు..

## రఘునాథపల్లిలో గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నపోలీసులు

**రూ.2.07 లక్షల విలువ గల 4.15 కిలోల గంజాయి పట్టివేత**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 18:**
రఘునాదపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో గంజాయి తరలిస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కణ్ణయి కుసులియా అనే వ్యక్తిని ఎస్ఐ డి.నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం పట్టుకున్నారు. అతని వద్ద రెండు ప్యాకెట్లలో ఉన్న రూ.2.07 లక్షల విలువైన 4.15 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఒరిస్సా నుండి రైలులో హైదరాబాద్ కు గంజాయిని తరలిస్తుండగా, రైల్వే పోలీసులు రైలులో తనిఖీలు నిర్వహిసు న్నట్లు గమనించి వెంటనే రఘునాదపల్లి రైల్వే స్టేషన్ లో దిగి పోయడు. రోడ్డు మార్గం గుండా హైదరాబాద్ వెళ్లేందుకు బస్ స్టేషన్ కు వెళ్తుండగా పోలీసుల కంట పడ్డాడు. పోలీసులు అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా గంజాయి ప్యాకెట్లు క నిపించాయి. ఎస్ఐ డి.నరేష్ గంజాయి తరలిస్తున్న వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి నిందితుడిని రిమాండ్ కు తరలించనున్నారు.

## జమ్మికుంటలో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 18/అక్షరం న్యూస్:**
జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ శివారులో శాంతినగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో కొలుగూరి నవీన్ (22) అనే యువకుడు మృతి చెందినట్లు జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సంఘటన స్థలాన్ని సీఐ రామకృష్ణ ఎస్ఐ సతీష్ లు పరిశీలించి మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళ్ళితే వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన కొలుగూరి నవీన్ మడిపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనం పై వెళ్లి వస్తుండగా టాటా మ్యాజిక్ వాహనం అజాగ్రత్తగా అతివేగంతో నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా నరేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి కొలుగూరి బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

### విలాసాగర్ గ్రామంలో అక్రమ ఇసుక దందా

**హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్**

**ఎలాంటి పత్రాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలింపు**

**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 18/అక్షరం న్యూస్:**
జమ్మికుంట మండలం, విలాసాగర్ గ్రామంలో అక్రమ ఇసుక దందా జరుగుతుందన్న సమాచారం తెలుసుకున్న పోలీసులు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, సివిల్ పోలీసులతో కలిసి కార్డన్ సర్చ్, కమ్యూనిటీ పోలీస్సింగ్ నిర్వహించారు.విలాసాగర్ గ్రామంలో జమ్మికుంట పోలీస్ సిబ్బంది గ్రామంలో తనిఖీ చేయగా, ఎలాంటి పత్రాలు లేని 15 ట్రాక్టర్లు, 15 అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి 30 ట్రాక్టర్ లను జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు తరలించారు. హుజురాబాద్ ఏసిపి మాధవి ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమాదాస్పదంగా కనబడితే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ గాని డయల్ 100 గాని సమాచారం అందించలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట పట్టణ రూరల్, సిఐలు ఎస్ రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ, హుజురాబాద్, ఇల్లందకుంట, వీణవంక ఎస్సైలు రాధాకృష్ణ, క్రాంతి కుమార్ ,తిరుపతి, సతీష్., స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## శభాష్ డాక్టర్ రామకృష్ణ

**8 ఏళ్ల గౌతమ్ ప్రాణాలు కాపాడిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు.**

**స్క్రూ డ్రైవర్ మింగిన, ఏ ఎస్ ఆర్ జిల్లా గన్నవరం గ్రామానికి చెందిన గౌతమ్.. ప్రాణాపాయ స్థితిలో భద్రాచలం ఆసుపత్రికి వచ్చిన వైనం.**

**మూడు గంటల శ్రమించి ఆపరేషన్ చేసి గౌతమ్ ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ వైద్యులు.**





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 18/ అక్షరం న్యూస్ :**
ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో, ఒక కష్టతరమైన ఆపరేషన్ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా గన్నవరం గ్రామానికి చెందిన గౌతమ్ అనే 8 ఏళ్ల బాలుడి ప్రాణాలు కాపాడిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మరియు వైద్యులు, సిబ్బంది.. గన్నవరానికి చెందిన 8 సంవత్సరాల గౌతమ్ ఆడుకుంటున్న క్రమంలో స్క్రూ డ్రైవర్ మింగడంతో, విపరీతమైన కడుపునొప్పి రావడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వెనువెంటనే తీసుకురావడంతో ఆ కండిషన్ లో ఉన్న ఆ బాలుడిని పరీక్షించి, వెంటనే స్పందించి సంబంధిత పరీక్షలు నిర్వహించి, పేగులో ఇరుక్కుపోయిన 6 సెంటీమీటర్ల స్క్రూ డ్రైవర్ ను గంటల సమయం శ్రమించి తొలగించి భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రామకృష్ణ, మరియు వైద్యులు మరియు సిబ్బంది సహాయంతో విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించి ఆ స్కూ డ్రైవర్ ను బయటికి తీసి గౌతమ్ ప్రాణాలు కాపాడారు, లక్షల రూపాయలు ఖర్చు అయ్యే ఆపరేషన్ ఎటువంటి రూపాయి కూడా ఖర్చు కాకుండా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భద్రాచలంలో నిర్వహించిన వైద్యులకు, మరియు సిబ్బందికి బాలుడు కుటుంబ సభ్యులు, మరియు వారి గ్రామస్తులు, కృతజ్ఞతలు తెలుపుకున్నారు.. ఇంతటి మంచి కార్యక్రమానికి పూనుకున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మరియు, వైద్యులు, సిబ్బందికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి...

## సంప్రదాయ వేడుకలకు వేదిక తెలంగాణ

**-సంస్కృతి ప్రతిబింబించేలా సంబరాలు**

**-తీజ్ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:**
సంస్కృతి సంప్రదాయ వేడుకలకు తెలంగాణ వేదికగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.మంథని మండలం రచ్చపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ లో గిరిజన సంప్రదాయ పండుగ తీజ్ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన పెద్దలు మాజీ ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గిరిజనుల సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సబ్బండ వర్గాలు తమ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారని, మన సంస్కృతి ప్రతిబింబించేలా సంబరాలు జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గిరిజన ఆడబిడ్డలు సంప్రదాయ దుస్తుల్లో నృత్యాలు చేస్తుండగా వారితో కలిసి ఆయన నృత్యం చేశారు....

## రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించిన గబ్బెట విద్యార్థులు

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 18:**
రఘునాథపల్లి మండలంలో ని గబ్బెట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. విజ్ఞాన సముపార్జనలో భాగంగా ఎంతో చారిత్రాత్మకమైన రాష్ట్రపతి నిలయాన్ని అణువణువు తిలకించడంలో విద్యార్థులు అత్యంత ఆసక్తిని కనబరిచారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న అభివృద్ధి సముపార్జనతో పాటు విద్యార్థులకు చారిత్రాత్మకమైన, భౌగోళికమైన అంశాల పట్ల అవగాహన ఎంతో అవసరమని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునంద తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శివకుమార్, ఉమాదేవి, జయ, సి ఆర్ పి జ్యోతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రేణుక, మహిళా సంఘం వివో రుక్సానా, నాలుగో తరగతి ఉద్యోగి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు



# పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం





## మంత్రి పొంగులేటి

**ఖమ్మం, సెప్టెంబర్ 18 (అక్షరం న్యూస్)**

పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.కూసుమంచి మండల కేంద్రంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణాలకు, చేగొమ్మ గ్రామంలో 49 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ నిర్మాణాలకు, కేశవాపురం గ్రామపంచాయతీ చింతల తండా గ్రామంలో 20 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... చేగొమ్మ గ్రామంలో 20 లక్షల రూపాయలతో ఆరోగ్య కేంద్రం, 20 లక్షల రూపాయలతో పంచాయతీ భవనం, మంచి నీటి పథకానికి 4.5 లక్షలు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలు అందిస్తున్న సహకారంతో ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని,

రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ పూర్తి చేసామని పేర్కొన్నారు.గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు.

తొలుత కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి 18 కళ్యాణలక్ష్మి, ఇద్దరు షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలలో నిధులు జమ**

**తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**









**ఖమ్మం, సెప్టెంబర్ 18 (అక్షరం న్యూస్)**

అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంత్రివర్యులు గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు.మేకలతండ గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, మేడిదపల్లి గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులకు, తిమ్మక్కపేట గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కుక్కలతండా గ్రామంలో ఖమ్మం-వరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుక్కల తండా వయా భూక్యా తండ వరకు 3 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో గతంలో 25 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, ప్రస్తుతం మరో 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు, మంచినీటి పథకానికి 5.5 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జిలు పెంచామని అన్నారు.


గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.

ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ బీరోలు సొసైటీ అధ్యక్షులు రామ సహాయం నరేష్ రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వనవాసం నరేందర్ రెడ్డి నల్లమల్ల ప్రతాప్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు మాజీ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి పోట్ల కిరణ్ రామ సహాయం అరవింద్ రెడ్డి లంజపల్లి శ్రీనివాస్ మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ ఇస్లావత్ ఎంటెక్ రవి నల్లబెల్లి లింగన్న గుగ్గిళ్ళ అంబేద్కర్ గోళ్ళ లింగయ్య మోర విజయపాల్ రెడ్డి మెంటం వెంకటేశ్వర్లు రావుల వెంకటరెడ్డి వరిగడ్డి సాగర్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాగల మూడురోజులు భారీ వర్షాలు

## పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్,సెప్టెంబర్18:తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. సూర్యాపేట, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని.. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. శుక్ర, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుపడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది.దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటున సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించిందని ఉందని తెలిపింది. మధ్యప్రదేశ్ మధ్య ప్రాంతాల నుంచి పశ్చిమ-మధ్య ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతం వరకు తూర్పు విదర్భ, తెలంగాణ, దక్షిణ తెలంగాణ, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటు-సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి కొనసాగుతుందని వాతావరణశాఖ వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట, హైదరాబాద్, పలు పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ముషిరాబాద్ పరిధిలోని భోలక్‌పూర్‌లో 15.5 సెంటీ-మీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.



# వామనరావు దంపతుల హత్య కేసు

## మంథని కోర్టులో సమాచారం తీసుకున్న సిబిఐ

పెద్దపల్లి,సెప్టెంబర్18: రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణ ప్రారంభమైంది. వామన్ రావు దంపతుల హత్య కేసుకు సంబంధించిన విచారణ నిమిత్తం గురువారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు మంథని కోర్టులో ప్రభుత్వ సమాచారాన్ని తీసుకున్నారు. అంతేకాకుండా వామన్ రావు స్వగ్రామమైన గుంజపడుగు వెళ్లి వివరాలను సేకరించారు. హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసులో ఏడుగురు నిందితులు బెయిల్‌పై ఉన్నారు. వామన్‌రావు దంపతుల హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందని తండ్రి కిషన్‌రావు ఆరోపణల నేపథ్యంలో సిబిఐ అధికారులు విచారణ ప్రారంభించారు. అనంతరం మంథని కోర్టు ప్రాంగణంలో వామన్ రావు తండ్రి కిషన్ రావు, తమ్ముడు చంద్రశేఖర్ నుంచి వివరాలను సిబిఐ అధికారులు సేకరించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించనున్నారు.

# ప్రజా ఉద్యమ నాయకుడు, పోరాట యోధుడు ఎస్ డి జియావుద్దీన్



**సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

**ఉత్తమ ఉపాధ్యాయుడు, నిజాయితీపరుడు జియావుద్దీన్ సార్ ॰**

**రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఉపాధ్యాయ ఉద్యమ సారథి, యుటిఎఫ్ ఉద్యమంలో చెరగని ముద్ర వేసిన జియావుద్దీన్ ॰ మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**

**నిజాయితీ, నిస్వార్ధ,నిగర్వి జియావుద్దీన్ సార్॰ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**

**పాలేరు నియోజకవర్గ సిపిఎం ఉద్యమంలో తిరుగులేని ముద్ర॰ పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్**

**జియావుద్దీన్ వారసత్వాన్ని నిలబెడతాం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ఐద్వా నాయకురాలు చింతల మౌనిక, ఎస్డి జావిద్**

**ఎస్ జి జియావుద్దీన్ సంస్కరణ సభలో వక్తలు**

**ఖమ్మం, సెప్టెంబర్ 18 (అక్షరం న్యూస్)**

ప్రజా ఉద్యమాల నాయకుడు, ఉపాధ్యాయ ఉద్యమ సారథి ఎస్ డి జివుద్దీన్ అని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు.... స్థానిక సుబ్లేడ్ గ్రామంలో ఎస్డి జియావుద్దీన్ గారి సంస్మాన సభ కు సిపిఎం పార్టీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శీను అధ్యక్షత వహించగా, ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న తమ్మినేని వీరభద్ర మాట్లాడుతూ జియావుద్దీన్ తన జీవితకాలం గిరి పుత్రుల కోసం సర్వే చేశారని, తన పదవీ విరమణ తర్వాత సిపిఎం పార్టీలో పనిచేసి, ప్రజా ఉద్యమాలు నిర్మించారని ఆయన అన్నారు. జియావుద్దీన్ గారి జీవితం నేటి యువతకు ఆదర్శమని , జియావుద్దీన్ గారి ఆశయాలు ముందుకు తీసుకుపోతామని అన్నారు. ఈ సందర్భంగా హాజరైన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడు, సామాజిక కారుడు, నిజాయితీపరుడు జియావుద్దీన్ అని అన్నారు. ఆయన మరణం సుబ్బు లేడు గ్రామం , సిపిఎం పార్టీకే కాక అందరి ప్రజలకు తీరని లోటు అన్నారు.. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ జియావుద్దీన్ సార్ నిజాయితీపరుడు,నిగరవి, నిస్వార్ధపరుడు అని ఆయన చూపించడం వాటిలో చివరిదాకా నడవాలని అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో తిరుమలాయపాలెం మండలంలో జియావుద్దీన్ సిపిఎం పార్టీకి వెళ్ళలేని కృషి చేశారని, ఈ నియోజకవర్గంలో ఆయన చెరగని రగని ముద్ర వేశారని అని అన్నారుఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ జియావుద్దీన్ వరసత్వాన్ని నిలబెడతామని, ఆయన ఏ సిద్ధాంతం కోసమైతే చివరిదాకా పనిచేశారు, ఆ సిద్ధాంతం కోసమే చివరిదాకా పనిచేస్తామని ఆయన వరుసతో నిలబెడతామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శ్రీను, ఐదవ నాయకురాలు చింతల మౌనిక మాట్లాడుతూ భవిష్య ఉద్యమాలు జియా గారి ఆదర్శంతో పని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ జనరల్ మేనేజర్,జియావుద్దీన్ కుమారుడు ఎస్ డి జావిద్ మాట్లాడుతూ మా నాన్నగారి ఆశయాలు ముందుకు తీసుకెళ్తామని, చివరి వరకు సిపిఎం పార్టీలో కొనసాగుతామని తెలియజేశారు. ఈ సంస్మరణ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, గొర్రెపాటి రమేష్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజా పందా మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, తుళ్లూరు నాగేశ్వరరావు వశపుంగు వీరన్న దాసరి మహేందర్ పోలిపొంగు ముత్తయ్య రామసాయం నరేష్ రెడ్డి తంబూరి దయాకర్ రెడ్డి కొప్పుల అశోక్ చావా శివరామకృష్ణ బెల్లం శ్రీనివాస్ మందుల ఎన్నబోయిన రమేష్ రావుల వెంకటరామిరెడ్డి బింగి రమేష్ అంగిరేకుల నరసయ్య కొమ్ము నాగేశ్వరరావు నెర్సుల వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోలే పొంగు సురేష్ ఇతర పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.



# శ్రీధర్ బాబు కుటుంబాన్ని అవమానిస్తే పుట్టగతులు ఉండవు

## – మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:** శ్రీపాదరావు శ్రీధర్ బాబు కుటుంబాన్ని అవమానిస్తే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు పుట్టగతులు ఉండవని మంథని బ్లాక్ కాంగ్రెస్ తొట్ల తిరుపతి యాదవ్ హెచ్చరించారు. గురువారం రామగిరి మండలం సెంటేనరి కాలనీ లో శ్రీపాద ఐ ఎన్ టి యు సి భవనంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని మాట్లాడుతూ గతంలో కమాన్‌పూర్ మండలంలో జరిగిన అంశానికి వస్తే, మంథని నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈ రాష్ట్రాన్ని పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడి పనిచేస్తున్న వారిని, వారి సోదరులు శ్రీను బాబు ని, అలాగే స్వర్గీయ శ్రీపాదరావు ని అనుచితమైన పదజాలంతో, అసభ్యకరంగా మాట్లాడిన మంథని నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు పుట్ట మధు, 'నేను పెద్దపల్లి జిల్లాకు పెద్ద లీడర్‌ను' అని మొన్నటిదాకా చెప్పుకుంటూ తిరిగాడు.నేను జిల్లా పరిషత్ చైర్మన్‌గా చేశాను, నేను జిల్లాకు పెద్ద లీడర్‌ను' అని చెప్పాడు. కమాన్‌పూర్ ప్రజలు ఓటు వేసి నిన్ను జెడ్పీటీసీగా గెలిపిస్తే, ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజలతో మమేకమై పనిచేయాల్సింది పోయి, అధికారం పోగానే, పెద్ద లీడర్ అని చెప్పుకునే వాడు అధికారం పోయిన తర్వాత పిచ్చోడయ్యాడు డని ఆరోపించారు

రాజకీయంగా వయసులో ఇద్దరం సమానమైనప్పటికీ, నువ్వు ఎంపీటీసీగా, మున్సిపల్ చైర్మన్‌గా, జెడ్పీటీసీగా, ఎంపీపీగా, శాసనసభ్యుడిగా, జెడ్పీ చైర్మన్‌గా ఎన్ని పదవులు అలంకరించినా, నీకు మాట్లాడే విధానం తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రజలందరూ కూడా 'వీడికి సిగ్గులేదా? ఇలా ఎందుకు మాట్లాడుతున్నాడు?' అని అంటున్నారు. నాకు కూడా అలా అనాల్సిన పరిస్థితులు ఎదుర య్యాయి.హెచ్చరికలు చెయ్యడంలో విసిగిపోతున్నాం. 'నువ్వు మాట్లాడే పద్ధతి మానుకో' అని చాలామంది చెప్పారు.పుట్ట మధు, నీకు మళ్లీ చెబుతున్నాను నీ పుట్ట బద్దలవుతుంది. పుట్టలో నుంచి చీమలు ఎలా వస్తాయో, నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు ఆ విధంగానే గుంపులుగా వస్తున్నారు. నీ పుట్ట బద్దలవకముందే నీ మాట తీరు మార్చుకుంటే మంచిదని చెబుతున్నాను. ఒక రోజు అదే పుట్టలోకి పాము వచ్చి, పాము కాటేస్తే పరిస్థితి నీకు కూడా తెలుసు. కాబట్టి ౦ పుట్ట మధు ఖబర్దార్! మా పెద్దలు శ్రీధర్ బాబు , శ్రీను బాబు , శ్రీపాదరావు గురించి అనుచితంగా మాట్లాడవద్దు. రాజకీయమే చేయాలనుకుంటే చేయి, కానీ దారి తప్పకండి. లేదంటే బాధ్యత మీదే ఉంటుంది.ఈ ప్రాంతంలో నువ్వు రాజకీయానికి అర్హుడివి కాదు. నిన్ను రెండు సార్లు ఓడించిన ప్రజలు రాబోయే రోజుల్లోనూ అదే చేస్తారు అని మహేశ్వరరావు గారు కూడా చెప్పారు. వార్డు మెంబర్ గెలవడానికి కూడా నీకు ప్రజలు అవకాశమే ఇవ్వరు. పెద్దలు శ్రీపాదరావు గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు. ఆయన ఎమ్మెల్యేగా, స్పీకర్‌గా, అభివృద్ధి సాధించిన వ్యక్తి. ఆయన చరిత్ర ప్రజలకు తెలుసు. కానీ నీ కుటుంబం చేసిన దోపిడీలు కూడా ప్రజలకు తెలుసు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ విషయంలో కూడా నీ మాటలు తప్పుడు. ఎనిమిదేళ్లుగా నీకు ఆ విగ్రహం కనబడలేదా? ఇప్పుడు ఎందుకు అభ్యంతరాలు చెబుతున్నావు? గ్రామ ప్రజలు, దళిత సంఘాలు, కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసి శాంతియుతంగా ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయిం చుకున్నపుడు వారిని ఎందుకు విస్మరించావు?ఆ రోజు గ్రామంలో మాట్లాడుకున్న తరువాత పోలీసులు కూడా శాంతియుత వాతావరణంలో సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. కానీ నువ్వు వారినీ అక్కసుతో తిప్పుతున్నావు. అధికారంలో ఉన్నప్పుడు నీ దిశలో నడిచారు. ఇప్పుడు నీ దిశలో నడవాలా? అది ఇక కలలో కూడా జరగదు. రాబోయే రోజుల్లో మంథని నియోజకవర్గంలో నీకు స్థానం లేదు. నీ రోజులు దగ్గర పడ్డాయి. ఆ పుట్టలోకి పాము వచ్చే రోజు దగ్గర పడ్డది. పుట్ట కూలిపోయే రోజు దగ్గర పడ్డది.ఖబర్దార్ పుట్ట మధు అన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## -ప్రాజెక్ట్ ఆఫీస్ రాజశేఖర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:** క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఓసిపి-1 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్ అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ నందు ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఓసిపి-1 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ పి.రాజేశం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ అసిస్టెంట్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# 168 ఖాళీ క్వార్టర్లు గాను 8 మంది ఎంపిక

## -ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:**

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు గురువారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 168 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 56 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 08 మంది ఉద్యోగులు హాజరై, 08 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం యం.రామ్మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, టి.మల్లిక, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిపిసి గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో

## ఐఎన్టీయూసీని గెలిపించండి..

### జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు భూ మల్ల చందర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి రామగుండంలో ఈనెల 25న జరిగే గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఆల్ ఇండియా సీనియర్ సెక్రటరీ బాబర్ సలీం పాషా నాయకత్వంలో పోటీ చేస్తున్న ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ను గెలిపించాలని ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు భూముల చందర్ ఎన్ టి పి స ఉద్యోగులను కోరారు. ఎన్టిపిసి ఉద్యోగులందరికీ అండగా ఐఎన్టీయూసీ ఉంటుందని సీనియర్ నాయకులు సెంట్రల్ ఎన్సీసీ మెంబర్ బాబర్ సలీం పాషా ఆధ్వర్యంలో ఉద్యోగులకు మంచి వేతన సవరణ జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఎలాంటి హాని జరగకుండా కానీ రెప్పలా కాపాడుకునే ఐ ఎన్ టి యు సి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎన్టిపిసి ఉద్యోగులకే కాకుండా కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన హక్కుల కోసం కూడా పోరాడుతున్న చరిత్ర బాబర్ సలీం భాషకు ఉందని అన్నారు. ఎన్టిపిసి ఉద్యోగులు బలమైన నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఐ ఎన్ టి యు సి జాతియ అధ్యక్షులు జి సంజీవరెడ్డి నాయకత్వంలో భారతదేశంలోనే అన్ని పరిశ్రమంలో ఐఎన్టియుసి కార్మికుల హక్కుల కోసం పోరాడి అనేక ఒప్పందాలు చేసుకున్నదని అన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు







**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ - 18(అక్షరం న్యూస్ )**

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. పాతబస్టాండులో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుక్షణం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకొని ప్రజల కోసం పరితపించే నాయకుడు ఆది శ్రీనివాస్ అని అన్నారు ఆయురారోగ్యాలతో ఆది శ్రీనివాస్ ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు సీనియర్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మహిళా విభాగం విద్యార్థి విభాగం యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుబి

# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా విట్టల్ నగర్ ఏరియాలో క్లీన్ అండ్ గ్రీన్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో క్లీన్ లీ నెస్ టార్గెట్ యూనిట్ గా గుర్తించిన విట్టల్ నగర్ రైల్వే ట్రాక్ ప్రక్కన గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ ను గురువారం శుభ్రం చేశారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా వార్డు అధికారి బుద్దార్తి శైలజ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా సి ఓ ఊర్మిళ , వార్డు అసిస్టెంట్ లు మురళి , రమేష్ , సానిటరీ జవాన్ సుగుణాకర్ , ఆర్ పి లు, స్వశక్తి మహిళలు , స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పాలకుర్తి మండలం బసంత్‌నగర్ వర్కర్స్ క్లబ్ ప్రాంగణంలో మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరాన్ని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇప్పటికే పది లక్షల ఆరోగ్యశ్రీ అమల్లో ఉంది. ఖర్చు ఎక్కువైన సందర్భాల్లో ఎల్‌ఓసీ ద్వారా సహాయం అందిస్తాం" అని తెలిపార ఆయన మాట్లాడుతూ, శిబిరం ద్వారా కార్మిక కుటుంబాలు ఎక్కువగా ప్రయోజనం పొందాలని కోరారు. వ్యాధులను గుర్తించి, అవసరమైతే హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రులకు కూడా రిఫర్ చేస్తామని భరోసా ఇచ్చారు. ఆరోగ్యంపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్యులు క్యాస శ్రీనివాస్, లక్ష్మీవాణి, నాగిరెడ్డి, అనీష్ పబ్బా, రాజశేఖర రెడ్డి, నాగరాజు, రాజీవ్, గోపికాంత్ పాల్గొన్నారు.

# సంచార విక్రయ వాహనం ప్రారంభించిన ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పాలకుర్తి మండలం బసంత్‌నగర్ గ్రామంలోని వర్కర్స్ క్లబ్ ప్రాంగణంలో చేపల పులుసు సంచార విక్రయ వాహనాన్ని గురువారం ప్రారంభించారు. సహకార ఇందిర మహిళా శక్తి మహిళ భరోసా సమాఖ్య ఆధ్వర్యంలో చేపల విక్రయానికి వినూత్నంగా రూపుదిద్దుకున్న ఈ వాహనాన్ని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ప్రారంభించారు.ఈ వాహనం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నేరుగా ఇంటి వద్దకే శుభ్రంగా తరిగిన చేపలు, చేపల పులుసు సరసమైన ధరల్లో అందించనున్నారు. దీని వల్ల గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఆర్థిక స్వావలంబనకు దోహదం అవుతుంది.ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,"ప్రతి గ్రామంలో మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ చేపల విక్రయ వాహనం ఒక మంచి ఆరంభం. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇటువంటి మోడల్‌ను విస్తరిస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పిఆర్ మినిస్ట్రియల్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులకు సన్మానం



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్**

తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షులు జనగామ నాగరాజు జిల్లా పరిషద్ పెద్దపల్లి కి వచ్చిన సందర్భముగా పెద్దపల్లి జిల్లా సంఘం తరుపున సన్మాన కార్యక్రమము చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రంగు రవి అధ్యక్షులు, మనోహర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మరియు రమేష్ కోశాధికారి గారు పాల్గొన్నారు.

## క్రీడలలో గాయత్రి విద్యార్థులను బంగారు పతకాలు

### గెలుపొందిన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్**

పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ,కె .శ్రీనాథ్ 1500మీ బంగారు పతకం, బి. అక్షిత 400 మీ బంగారు పతకం, ఎస్. లోహిక 800 మీ కాంస్య పతకం, ఎస్.వరసిద్దు డిస్కస్ త్రో , షార్ట్ పుట్ కాంస్య పతకాలు సాధించి ప్రతిభ చాటారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ సురేందర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ గారు చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తున్నామని అందుకే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేశారు ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీదేవి ప్రిన్సిపాల్ విజయ్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్ బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు

## జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ వాలీబాల్ పోటీలలో ముస్తాబాద్ మండల విద్యార్థుల ప్రతిభ



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/సెప్టెంబర్-18(అక్షరం న్యూస్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన వాలీబాల్ పోటీలలో అండర్ 17 బాలుర విభాగంలో ముస్తాబాద్ మండలం మొదటి స్థానం, అండర్ 14 బాలుర విభాగంలో ముస్తాబాద్ మండలం మొదటి స్థానంలో నిలిచిందని మండల స్కూల్ గేమ్స్ మండల కన్వీనర్ అనిల్ గౌడ్ తెలిపారు. ఈ విజయంలో కీలక భూమిక పోషించిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మండల విద్యాధికారి నిమ్మరాజి రెడ్డి ముస్తాబాద్ మండల ప్రజా ప్రతినిధులు క్రీడాభిమానులు అభినందించారు.పాఠశాల విద్యార్థులు కేవలం చదువులలోనే కాకుండా క్రీడలలోనూ ప్రతిభ కనబరుస్తుండటం గర్వకారణం అని,పిల్లల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు మేము ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఇస్తుంటామని, ఈ విజయం మా పాఠశాల క్రీడాకారుల కృషి, శిక్షకుల సహకారం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఫలితమే నని రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా మా విద్యార్థులు మరింత రాణిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు

## ప్రభుత్వ పాఠశాలకు రూ.65 వేల ఫ్రిడ్జ్ అందజేత



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:**

ఇఫ్కోకిసాన్ ఫైనాన్స్ సంస్థ వారు మండలంలోని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ.65 వేల విలువైన ఫ్రిడ్జ్ ని అందించారు. ఇఫ్కో కిసాన్ ఫైనాన్స్ సంస్థ ఏరియా మేనేజర్ పెండ్లి సతీష్ రెడ్డి, మేనేజర్ కూస రంజిత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు కదురు మానస సతీష్ రెడ్డిలతో కలిసి ఫ్రిడ్జ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు. ఊషన్నపల్లికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు కదులు మానస సతీష్ రెడ్డి, ఇఫ్కో కిసాన్ ఫైనాన్స్ సంస్థ యాజమాన్యంతో మాట్లాడి పాఠశాలకు ఈ ఫ్రిడ్జ్ ఇప్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పాఠశాల పిల్లల ప్రయోజనం కోసం ఏదైనా సహాయం చేయాలని కోరగా, దానికి స్పందించిన మాజీ ఎంపీటీసీ సభ్యులు కదులు మానస సతీష్ రెడ్డి, గురువారం ఊషన్నపల్లి పాఠశాలకు రూ.65 వేల విలువైన ఫ్రిడ్జ్ ను ఇప్పించారు. అడగగానే ఫ్రిడ్జ్ పిల్లల ప్రయోజనం కోసం పాఠశాలకు ఇప్పించిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు కదురు మానస సతీష్ రెడ్డి, ఇఫ్కో కిసాన్ ఫైనాన్స్ సంస్థ యజమానులు పెండ్లి సతీష్ రెడ్డి, కూస రంజిత్ రెడ్డిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఊషన్నపల్లి పాఠశాల అభివృద్ధికి, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి దాతలు, నాయకులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, ప్రజలు, స్పందించి వస్తు రూపేనా, డబ్బు రూపేనా విరివిగా విరాళాలు అందించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో కిసాన్ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు పెండ్లి సతీష్ రెడ్డి, కూస రంజిత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కదులు మానస సతీష్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, మాజీ వార్డు సభ్యులు ఆవుల తిరుపతి, ముసుకు సంపత్ రెడ్డి, పెండ్లి సాయికిరణ్, పైడిపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

### నగదు రహిత నాణ్యమైన చికిత్స అందేలాగా

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ముంజూరు చేయాలి

**ఉపాధ్యాయుల ఆరోగ్యం, సంక్షేమమే విద్యా రంగ అభివృద్ధికి బలమైన పునాది**

**తమ వంతు వాటా చెల్లించడానికి ఉపాధ్యాయులు సిద్ధం**

**ఇప్పుడున్న హెల్త్ కార్డులతో సరైన వైద్యం అందక సతమతమౌతున్న ఉపాధ్యాయులు**

**ప్రభుత్వంలో భాగమైన ఉపాధ్యాయుల ఆరోగ్య బాధ్యత, భద్రత ప్రభుత్వానిదే**

**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ఉద్ఘాటను**

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 18/కేసముద్రం :** -నాణ్యమైన నగదు రహిత వైద్యం అందక, ఆపత్కాల సమయంలో డబ్బులు అందక ఉపాధ్యాయులు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారని, కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇంకా జాప్యం చేయకుండా నాణ్యమైన నగదు రహిత వైద్యం అందించేలాగా సమగ్ర హెల్త్ కార్డులను అందించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమగ్ర హెల్త్ కార్డుల జారీలో జాప్యం సరికాదని టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో, ప్రధాన కార్యదర్శి నరసింహా రాజు నేతృత్వంలో అర్పణపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆరోగ్యంగా ఉంటేనే తమ విద్యార్థులకు సమర్థవంతంగా విద్యను అందిస్తారని,అకుంఠిత దీక్షతో పని చేస్తారని తద్వారా మాత్రమే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. ఉపాధ్యాయుల ఆరోగ్యం, సంక్షేమమే విద్యా రంగ అభివృద్ధికి బలమైన పునాది అని అయన ఉద్ఘాటించారు.

ప్రభుత్వంలో భాగమైన ఉపాధ్యాయులకే నాణ్యమైన వైద్యం నగదురహితంగా అందకపోతే ఎలా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఉపాధ్యాయుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని విమర్శించారు.

ఒకవేళ ప్రభుత్వం కోరిన పక్షంలో తమ వంతు వాటాగా బేసిక్ పే లో 2 శాతం అయినా చెల్లించడానికి ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయులు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఆసుపత్రిలో చేరి తీసుకెళ్లిన డబ్బులు సరిపోక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ఉపాధ్యాయులే చందాలు వేసుకుని బాధితులకు అందించిన దయనీయ సందర్భాలు చాలా ఉన్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావున నాణ్యమైన వైద్య సేవలను నగదు రహితంగా అందించడం అత్యవసరమనే విషయాన్ని గుర్తించాలని, ఇంకా మీనమేషాలు లెక్కిస్తూ జాప్యం చేయరాదని ప్రభుత్వానికి సూచించారు.






ఉపాధ్యాయులకు సులభంగా ఉపయోగపడే విధంగా ఆధునిక సౌకర్యాలతో హెల్త్ కార్డులు అందించడంతోపాటు అన్ని గుర్తింపు పొందిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఈ నాణ్యమైన వైద్య సదుపాయం కల్పించాలని కూడా కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి ఊట్కూరి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్, ఏ రమాదేవి, భూక్య శ్రీను, బిజయ్, సురేష్ కుమార్

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్







**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 18/అక్షరం న్యూస్:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం పారిశుధ్య పనులలో మున్సిపల్ కమిషనర్ మహ మ్మద్ అయాజ్ పాల్గొని శుభ్రపరిచారు. కమిషనర్ మహ మ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నేను పరిసరాలను పరిశుభ్రం ఉంచేలా అనే దృఢ సంకల్పంతో పరి సరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నేను స్వచ్ఛత వైపు నేను చేసే ప్రతి అడుగు.. భారతదేశాన్ని స్వచ్ఛంగా ఉండ దానికి ఉపయోగపడుతానని ప్రతిజ్ఞ చేయాలన్నారు. మున్సి పల్ ఆఫీస్ ప్రక్కన పార్కులో గడ్డి తొలగించి, శుభ్రపర చినారు. ఈ కార్యక్రమంలో మునిసి ి పల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈవికాస్, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్ ,సదానందం, ఈఈ శ్రీకాంత్,టీపీఓ శ్రీధర్, టీపీబి వో దీపి కా, సిఅ, వాణి, భాస్కర్, శ్రీనివాస్, కార్మికులు, పలువురు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం, రైతన్నకు అపన్న హస్తం

**జిల్లా వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి రాంప్రసాద్,**

**కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 18/అక్షరం న్యూస్:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాన్ని సరఫరా చేసి విత్తన ఉత్పత్తి గ్రామంలోనే ప్రోత్సహించేందుకు గ్రామ గ్రామాన నానమైన విత్తనం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా మండలంలోని సిరిసేడు వంతడుపుల గ్రామాల్లో (జేజిఎల్-24423) వరి క్షేత్రాలను పరిశీలించి, వరి పంటలో ఉన్న వెలుగులను తీయాలని సూచించారు.

పైరు లో ఆకు ముడత ను గుర్తించాలని వెంటనే ఆకు ముడత నివారణ కొరకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ ఒక లీటరు నిధిలో రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి రాంప్రసాద్, శాస్త్రవేత్తలు డాక్టర్ జి ఉషారాణి, ఈ ఉషారాణి, గంగాడి కృష్ణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, మండల వ్యవసాయ విస్తరణ మమత, రాకేష్, రైతులు బైరెడ్డి రమణారెడ్డి, ఎర్ర తిరుపతిరెడ్డి, దేవేందర్ రెడ్డి, శివ, మహేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## రామగుండం ఎన్టిపిసిలో హిందీ వర్క్‌షాప్ ప్రారంభం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం ఎన్‌టిపిసిలో హిందీ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగుల కోసం హిందీ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గురువారం పరిపాలనా భవనంలో ఏర్పాటు చేశారు.ఈ వర్క్‌షాప్‌ను ఎన్టిపిసి రామగుండంఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చందన్ కుమార్ సమంత ప్రారంభించారు. దీపప్రజ్వలనం అనంతరం పాల్గొన్న వారందరికీ ఆయన రాజభాషా ప్రమాణం చేయించారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎన్‌టిపిసి రామగుండం చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ %-% “హిందీ నా మాతృభాష కాకపోయినా, రాయడం మాట్లాడడం చాలా సులభం. ఈ భాష మృదువుగా ఉండి ఇతర భాషల పదాలను కలుపుకుంటూ ముందుకు సాగుతుంది. నాకు హిందీపై గర్వంగా ఉంది” అన్నారు.

ఈ సందర్భంగా హెచ్‌ఆర్ హెడ్ బిజోయ్ కుమార్ సిక్దర్ మాట్లాడుతూ %- 2024-%25లో ఎన్‌టిపిసి రామగుండం, నగర రాజభాషా అమలు కమిటీ ద్వారా రాజభాషా విధానం అమలులో విశేష కృషి చూపిందని, దీనికి గాను గాంధీనగర్‌లో జరిగిన ఐదవ వార్షిక సదస్సులో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎన్‌టిపిసి రామగుండం చందన్ కుమార్ సమంతకు ప్రశంసాపత్రం లభించిందని తెలిపారు. ఈ విజయానికి ఆయన ఉద్యోగులందరినీ అభినందించారు.

జీఎం ముఖుల్ రాయ్ ఉద్యోగులను ప్రదీప్ సిస్టమ్‌లో హిందీలో పని చేయాలని ప్రోత్సహించగా, జీఎం మనీష్ అగర్వాల్ నోట్లు కూడా హిందీలో రాయాలని సూచించారు.

వర్క్‌షాప్‌లో సుమారు 250 మంది పాల్గొన్నారు. కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ రాజభాషా విభాగం (విశాఖపట్నం)కి చెందిన సహాయ డైరెక్టర్ గౌసియా బేగం %-% హిందీ వ్యాకరణం, పదకోశం, వాక్య సరిదిద్దడంపై మార్గదర్శనం ఇచ్చారు. చివరగా రాజభాషా విభాగం సీనియర్ మేనేజర్ స్నేహలత గుమ్గావ్కర్ వర్క్‌షాప్ విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.






# ఇంకెన్నాళ్ళీ వాదనలు..

## ప్రజా సమస్యలకు సమాధానం ఏది ?ఉద్దేశ్యాలు పూర్తయ్యాయా!

**సుల్తానాబాద్, అక్షరం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబరు, 18 (మహమ్మద్ యూసుఫ్ అలీ)**




జనం ప్రశాంతంగా జీవించడానికి చరిత్రలో ఎన్నో యుద్ధాలు, ఘర్షణలు, మారణ హెరీమాలు జరిగాయి. వాటి ఫలితంగా వివిధ సమూహాల మధ్య ఉద్రిక్తతలు దీర్ఘకాలం కొనసాగాయి. వైరుధ్యాలను ఒక కొలిక్కి తెచ్చి పరిష్కారము లేకుండానే కాలంతో పాటు ఉద్రేకాలు చల్లారిన ఘర్షణలు చాలా ఉన్నాయి. చరిత్ర పరంగా కొన్ని సంఘటనలు విజేతలుగా సగర్వంగా స్మరించుకునేవిగా ఉంటే, మరికొన్ని పరాజితులుగా మౌనంగా అంగీకరించేవిగా ఉంటాయి. ఒక సమయం తర్వాత ఈ సంఘటనలన్నీ అవసరం లేని విషయలుగా, చరిత్ర లో ఓ పేజీలా మిగిలి పోతాయి. అదే సమయానికున్న అసలైన బలం. ఎంతటి పెద్ద విషాదన్నైనా, సంభారన్నైనా చరిత్ర పుటల్లో భద్రపరుస్తుంది. గతం యాది లో జీవన ప్రయాణం సాగధు గనుక ముందుకు వెళ్లేందుకు గతాన్ని అదే చరిత్ర పుటల్లో వదిలి కదలాలి. అదే సృష్టి నియమం కూడ. సమాజం లో ఉద్రికతలున్నావాటిని గడిచిన సమయం తో పాటు తెర వెనక్కు పంపి సామరస్యంగా జీవనం కొనసాగడానికి ప్రయత్నిస్తున్ననేటి ఆధునిక సమాజాలు, ఉద్రిక్తతలను తిరిగి రగిలించే జ్ఞాపకాలను వేదిక మీదకు తీసుకురావడానికి అంగీకరించవు. వాటి తాలూకు వెధన,భాధలను నెమరు వేసుకుని సాధించెధి ఏమి ఉండధు కనుక అవన్నీ కాలం చేసిన గాయాలని, లేధా కాలం మిగిల్చిన తీపి గుర్తులని ముందుకు సాగడమే అసలైన జీవన విధానంగా సృష్టి నియమంగా ప్రయాణం చేస్తారు. కానీ మన రాజకీయ నాయకులు చేస్తున్నది ఈ నియమాలకు విరుద్ధం.ఎప్పుడో జరిగిన ఘటన కానీ సంఘటన తాలూకు విషయాల ను ప్రముఖ సమస్య గా ప్రెజెంట్ చేసే ప్రయత్నం చేయబడుతుంది. ఎన్నో ఏళ్ల కింద హైదరాబాద్ ఆస్థానం భారత దేశం లో విలీనం అయ్యింది, ఆ విలీనం పద్దతి భిన్నంగా జరిగింధి. భారత దేశం లో విలీనమవ్వడానికి నిరాకరించడం తో సైనిక చర్య చేయబడింధి. అప్పటి పరిస్తితుల దృష్ట్యా యుద్ధం ద్వారా విమోచనం కలిగించినా, స్వయంగా విలీనం జరిగినా, అది అప్పటి పరిస్థితులకు అనుకూలంగా ప్రజా సంక్షేమం కోసం, దేశ ఐక్యత, భద్రత కోసం జరిగిన పరిణామంగా అంగీకరించడం లోనే గొప్పతనం ఉంది. అయితే అప్పుడు జరిగిన ప్రక్రియ పై ఇప్పుడు రాజకీయ రాద్ధాంతం చేస్తూ ఒకరు విలీనమని మరొకరు విమోచన అంటూ ప్రతీ సంవత్సరం హంగామా చేస్తూనే ఉంటారు. ఇక్కడ మనం కొన్ని విషయాలను ప్రశ్నించుకోవాలి. ఏ ఉద్దేశ్యం కోసం విమోచన / విలీన తంతు జరిగిందో,ఆ ఉద్దేశ్యం పూర్తయ్యిందా ! ప్రజల్లోని పేదరికం, పోయిందా,భూ విధానంలో సమానత్వం, భూస్వామ్య వ్యవస్తా నిర్మూలించ బడిందా ? ఈ సమస్యల పై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన రాజకీయ నాయకులు దృష్టి మరల్చేందుకు చేస్తున్న ఈ విమోచన / విలీన హంగామా ను అరికట్టాల్సిన అవసరం ఉంది. అప్పుడెప్పుడో ఏదో జరిగిందని ఇప్పుడు దాని గురించిన వాదనలు కాదు, విద్యా , ఉద్యోగ, వైద్య సదుపాయాలు ప్రతి ఇంటి కు చేరుకుంటున్నాయా లేదా అని. ప్రజల ఆర్థిక పరిస్తితి, ఆరోగ్య పరిస్తితి లో ఎంత వృద్ధి సాధించామని, ఇప్పుడు విమోచనమైన, విలీన మైన సాధించేది ఏంటి.? ఎందుకు ఉద్రిక్తతలను రగిలించే అంశాలను పురిగొల్పే తపన. ? తద్వారా జరిగేది ఏంటి. ? ఒక వర్గాన్ని కించపరుస్తూ రాజకీయం చేయడం ఎంత వరకు సబబు.? సమాజాన్ని ఉద్రిక్త పరిచి రెచ్చ గొట్టడం ద్వారా జరిగే పరిణామాలు ఏంటి ? సమాజం లో కొత్త సమస్యల సృష్టి అవసరమా ! అని ప్రశ్నించు కోవాల్సిన అవసరం ఉంటుంది. పెరుగుతున్న ధరలు, తరుగుతున్న సామాన్యుడి సంపాదన, ఉద్యోగాలు లేక వైరాగ్యం జీవనం సాగిస్తున్న యువత, వీటి గురించి ఎలాంటి పట్టింపు లేదు. సవాలక్ష సమస్యలకు సమాధానం ముఖ్యమా.? లేక విలీన, విమోచన దిన గొడవలు ముఖ్యమా.! బుద్ధి జీవులు ఆలోచించాలి. ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తే సమాజాన్ని ఉన్మాదంగా మార్చాలనే వారిని ఉసిగొల్పి నట్లే.

# ప్యాసింజర్ ట్రైన్ ను సికింద్రాబాద్ వరకు పొడిగించండి



**జ్యోతినగర్ ఎన్టిపిసి సెప్టెంబర్,18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వందే భారత్ రైలును కాగజ్నగర్ లో వందే భారత్ రైలు ప్రారంభోత్సవానికి హాజరైన అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణన్ కాగజ్ నగర్ నుండి సికింద్రాబాద్ వెళ్తూ వన్ మినిట్ ప్రోగ్రాం రామగుండంలో ఆగిన అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ కి కాంగ్రెస్ నాయకుడు అనమాస శ్రీనివాసు సమర్పించారు. బల్లార్ష నుండి కాజీపేట కు వెళ్లే ప్యాసింజర్ ను బలెర్ష నుండి సికింద్రాబాద్ కు పొడిగించాలని కోరారు. ఈ సందర్భంగా అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణ ను శాలువాతో సత్కరించారు.

# విజయదశమి ఉత్సవాల గూర్చి ముఖ్య నాయకుల సమావేశం





**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 18/అక్షరం న్యూస్ :-**

స్థానిక రామ మందిరంలో వివిధ పార్టీల నాయకులు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు అన్ని కుల సంఘాల నాయకులు మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ సమావేశం అయి మన ఊరి ముత్యాలమ్మ,బోనాల పండుగ జరుపు కమిటీ నేతృత్వంలో అందరిని కలుపుకొని ఈ సంవత్సర దసరా ఉత్సవాలను దిగ్విజయంగా విజయవంతము చేయ వలెనని గురువారం సమావేశంలో హాజరైన గ్రామ పెద్దలు, ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించినారు. ఇట్టి కార్యక్రమంలో కేసముద్రం మున్సిపాలిటీ కమిషనర్ సహాయ సహకారాలతో విజయవంతం చేయవలెను. నిర్ణయించినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అల్లం నాగేశ్వరరావు,జాటోత్ హరీష్ నాయక్,బచ్చు పరమేశ్వర్,ముత్యాల శివకుమార్,తరాల వీరేష్ యాదవ్,పోలేపల్లి నాగరాజు, శీలం సత్యనారాయణ,సంగే రాజు కుమార్,గిరి గిరి వెంకన్న,ముల్క మురళి,భూమాటి పురుషోత్తరం,రేణిగుంట్ల సుధాకర్,తరల సుధాకర్, బానోత్ బాలు,మాలోత్ శ్రీను, వెంకటేశ్వర్లు,బానోత్ దేవేందర్, బోడ విక్కీ,శ్రీను,యాదగిరి శ్రీను బాల్ మోహన్, గ్రామపంచాయతీ సిబ్బందిలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో దుద్దిళ్ల కుటుంబం స్థానం సుస్థిరం

**– ప్రజలలో అశాంతిని నెలకొల్పేలా మాట్లాడుతున్న పుట్ట మధు – ఐఎన్టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:**



రాజకీయాల్లో నిజాయితీ, క్రమశిక్షణ, కష్టపడి ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకొని ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకునే వ్యక్తి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని ఐఎన్టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి అన్నారు.. గురువారం రామగిరి మండలం సేంటినరీ కాలనీలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో నిజాయితీ, క్రమశిక్షణ, కష్టపడి సాధించిన నాయకుడిగా ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న దుద్దిళ్ల శ్రీపాద రావు మీద మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు వారి అసహనాన్నీ వదిలేస్తున్నామని, సీబీఐ రాకతో భయపడి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ప్రజలలో అశాంతిని నెలకొల్పేల చేయడం మానుకోవాలనిఅన్నారు ప్రజల కోసం జీవితాంతం కృషి చేసిన, ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన, వందలాది కుటుంబాలకు ఆదర్శంగా నిలిచిన శ్రీపాద రావు ని ఇలా తక్కువ చేసి మాట్లాడటం అసహనీయమైన విషయం. రాజకీయంగా వాదనల్లో ఓడిపోయిన వారు, ప్రజాదరణ లేని వారు మాత్రమే ఇలాంటి అసభ్య పదజాలానికి దిగి వస్తారు.మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు ఆయన అవకాశ రాజకీయ దివాళా తీరు అని మేము భావిస్తున్నాం.మేము స్పష్టంగా చెబుతున్నాం – రాష్ట్ర మంత్రివర్యులు దూదిళ్ళ శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దూదిళ్ల శ్రీను బాబు ప్రజలకు అండగా ఉండే విషయాన్ని , అలాగే దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రతిష్టను ఎవరూ దెబ్బతీయలేరు. ప్రజల గుండెల్లో దుద్దిళ్ల కుటుంబం స్థానాన్ని ఏ ఒక్కరైనా కించపరచలేరు. ఈ తరహా వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పకపోతే, ప్రజా తీర్పు ఆయనకు సరైన బుద్ధి చెబుతుంది అని తెలిపారు.అనంతరం పీవీ గౌడ్ మాట్లాడుతూ ఒకసారి గెలిపించిన తర్వాత హత్య రాజకీయాలు ,కులాల మధ్య చించుపెట్టే రాజకీయాలు చేసేమీ బుద్ధి తెలిసాక ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పిన విషయం మరచిపోకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శులు ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మడ్డి రాజకుమార్, బిక్షనాయక్, బ్రాంచ్ కార్యదర్శులు నరెడ్ల శ్రీనివాస్ రావు, సత్రం సమ్మయ్య, సాయికృష్ణ,అడ్వైసర్ జక్కుల దామోదర్ రావు, పిట్ సెక్రటరీలు రామిండ్ల మనోహర్, కె న్ చారి మరియు నాయకులు గిరవేన కొమురయ్య, బుద్దే సదానందం, సుమన్ ,రమేష్ బాబు,లింగ రెడ్డి , ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనాలు



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 18/అక్షరం న్యూస్:**

–క్రీడలు మనిషి జీవితంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.విద్యతో పాటు క్రీడలు కూడా సమాన ప్రాముఖ్యత కలిగినవే క్రమశిక్షణ,కృషి పట్టుదలతో ముందుకు సాగినప్పుడు భవిష్యత్తులో ఏ రంగంలోనైనా రాణించవచ్చు.అని తెలిపారు.గురువారం సెయింట్ జాన్స్ హై స్కూల్ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన 69 వ ఎస్ జి ఎఫ్ ఐ క్రీడలను ప్రారంభిస్తూ,ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్,జి. రాజశేఖర్,ఫాదర్ శ్రావణ్ రెడ్డి. అన్నారు.అదేవిధంగా క్రీడలు మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనాలని పేర్కొన్నారు.అందువల్ల ప్రతి విద్యార్థి క్రీడలను జీవితంలో భాగంగా స్వీకరించాలి.క్రీడలు కేవలం వినోదం కాదు భవిష్యత్తు విజయానికి దారి తీసే మార్గం అని కొనియాడారు.కాగా మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 400,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ కొమ్ము రాజేందర్,కొప్పుల శంకర్,డి విజయ్ చందర్,పద్మ, రవి, లలిత, స్రవంతి,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు అవమానం సరికాదు

**-మండల కేంద్రంలో అంబేద్కర్ పూలే విగ్రహాలకు పాలాభిషేకం -టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి**







**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 18 అక్షరం న్యూస్:**

కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట గ్రామంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బడుగు జీవుల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఆయన విగ్రహానికి జరిగిన అవమానం అత్యంత హేయమైన చర్య అని దీన్ని తెలంగాణ బొగ్గు కార్మిక సంఘం పక్షాన ఖండిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రామగిరి మండల కేంద్రంలోని కోల్ కారిడార్ చౌరస్తాలో అంబేద్కర్ పూలే విగ్రహాలకు అర్జీ త్రి ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య టిఆర్ఎస్ నాయకుడు కుమార్ యాదవ్ తో కలిసి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి వందన సమర్పణ చేశారు.అనంతరం రాజు రెడ్డి మాట్లాడుతూ 15వ తేదీ మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా పుట్ట మధు మరియు స్థానిక నాయకత్వం ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించదల్చుకున్నారు.ఈ సందర్భంలో రాత్రికి రాత్రి దొంగతనంగా అంబేద్కర్ అవమానించే రీతిలో ముసుగును తొలగించారని ఇది పూర్తిగా ఆయన జరిగిన అవమానం అన్నారు. ఆవిష్కరణ సమయంలో పుట్ట మధు ఇట్టి విషయాన్ని వివరించి కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరిని ఎండగట్టిన సందర్భంలో తెల్లవారి కొంతమంది నాయకులు పౌర హక్కులకు విఘాతం కలిగించే విధంగా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పార్టీ ఇన్చార్జి అయిన పుట్ట మధు ఇంటి మీదికి దాడికి యత్నించి ఇంటి ముందు ధర్నా నిర్వహించే కార్యక్రమాన్ని చేపట్టడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది ఎవరికి మంచిది కాదని ఇకముందు ఇలా జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగళి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, దేవ శ్రీనివాస్, ఇసంపల్లి రమేష్ ,పాశం శ్రీనివాసరెడ్డి ,ఎండి షరీఫ్, దాసరి మల్లేష్ ,సుద్దాల తిరుపతి ,గిటుకు శ్రీనివాస్, భాగం పూర్ణాకర్, వీరగోని సంతోష్ గౌడ్, దేవరకొండ తిరుపతి, అల్లం తిరుపతి ,వేగోళం శ్రీనివాస్ గౌడ్ ,మాలోతు జగన్ నాయక్ ,బుద్దే ఉదయ్, మోట పోతుల ప్రదీప్ గౌడ్, దద్దెల చంద్రశేఖర్ , సంధి శ్రీనివాసరెడ్డి ,గాండ్ల సతీష్, రాఘవరెడ్డి ,ఏం రమేష్, చారి ,రాజమౌళి ,నర్సింగ్ రావు , సురభి సందీప్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ చదువుకూ విద్యారుణం..

# ఫీజుల భారానికి టాటా చెప్పేయండి..!



సాధారణంగా మన దేశంలో ప్రముఖ కళాశాలలు, విదేశాల్లోని యూనివర్సిటీల్లో చదువుల కోసం బ్యాంకులు విద్యా రుణాలు మంజూరు చేస్తాయనే విషయం అందరికీ తెలిసిందే. వీటి ద్వారా ఆయా కళాశాలల్లో యువత చదువు పూర్తి చేసుకునే వీలుంటుంది. చదువు పూర్తయ్యి ఉద్యోగం వచ్చిన తర్వాత ప్రతి నెలా వాయిదాల రూపంలో ఆ రుణాన్ని తీర్చవచ్చు. అయితే నర్సరీ నుంచి 12వ తరగతి చదువు కోసం కూడా బ్యాంకులు విద్యారుణాలను మంజూరు చేస్తాయి. ఈ విషయం మనలో చాలామందికి తెలియదు. ఆ వివరాలు, రుణం పొందే విధానాన్ని ఇప్పుడు తెలుసుకుందాం. ప్రస్తుతం పిల్లల స్కూలు ఫీజులు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక మోస్తరు పేరున్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. సామాన్యుల విషయం పక్కన పెడితే, ఎగువ మధ్య తరగతి కుటుంబాలు కూడా వీటిని భరించలేకపోతున్నాయి. ముఖ్యంగా ఢిల్లీ, ముంబై, నోయిడా, బెంగళూరుతో పాటు టైర్ 2, టైర్ 3 నగరాల్లోనూ ఈ పరిస్థితి నెలకొంది. అయితే పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తి చదువే కాబట్టి..ఎంత ఖర్చయినా తల్లిదండ్రులు భరిస్తున్నారు. ఇలాంటి సమయంలో పిల్లల చదువు కోసం బ్యాంకుల నుంచి విద్యా రుణాలు పొందే అవకాశం ఉంది. మన దేశంలో నర్సరీ నుంచి 12వ వరకూ చదువు కోసం విద్యారుణాలు అందుబాటులో ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐసీఐసీఐ, హెచ్ డీఎఫ్ సీతో పాటు కొన్ని ఆర్థిక సంస్థలు కూడా ఈ రుణాలను మంజూరు చేస్తున్నాయి. ఇవి పొందటానికి కింద తెలిపిన అర్హతలు తప్పనిసరిగా ఉండాలి. విద్యారుణం తీసుకునే విద్యార్థి లేదా అతడి తల్లిదండ్రులు తప్పనిసరిగా భారతీయ పౌరులై ఉండాలి. అయితే కొన్ని బ్యాంకులు భారతీయ పౌరసత్వ కలిగిన ప్రవాస భారతీయ (ఎన్ఆర్ఐ) విద్యార్థులకు రుణాలు ఇస్తాయి. విద్యార్థి వయసు మూడేళ్ల నుంచి 18 ఏళ్ల మధ్యలోనే ఉండాలి. అయితే కొన్ని బ్యాంకులు మాత్రం విద్యార్థికి 16 ఏళ్లు ఉండాలనే నిబంధన విధించాయి.పాఠశాలసీబీఎస్ సీ, ఐసీఎస్సీ, రాష్ట్ర బోర్డులు, అంతర్జాతీయ బోర్డులతో అనుసంధానమైన, గుర్తింపు పొందిన స్కూళ్లలోనే చదవాలి. రుణం ఇవ్వడానికి ముందే ఆ పాఠశాలల గుర్తింపును బ్యాంకులు పరిశీలిస్తాయి.సహ దరఖాస్తుదారుస్థిరమైన ఆదాయం ఉన్న తల్లిదండ్రులు, లేదా చట్టపరమైన సంరక్షకులు సహ దరఖాస్తుదారుగా వ్యవహరించాలి.ఆదాయ పరిమితిసెంట్రల్ సెక్టార్ వడ్డీ సబ్సిడీ (సీఎస్ఐఎస్) తదితర పథకాల కింద రుణాలను పొందాలనుకుంటే ఆ విద్యార్థి కుటుంబ వార్షిక ఆదాయం రూ.4.5 లక్షలకు మించకూడదు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు మాత్రం రూ.8 లక్షల పరిమితి వరకూ అంగీకరిస్తాయి.ఎన్ని లక్షల రుణమంటే..? పాఠశాల విద్య కోసం మామూలుగా రూ.4 లక్షల వరకూ రుణం మంజూరు చేస్తాయి. కొన్ని బ్యాంకులు మాత్రం రూ.10 లక్షల వరకూ ఇస్తాయి. సాధారణంగా రూ.4 లక్షల రుణానికి పూచీకత్తు అవసరం లేదు. అయితే రూ.7.50 లక్షల వరకూ ఉన్న రుణాలకు క్రెడిట్ గ్యారంటీ ఫండ్ స్కీమ్ ఫర్ ఎడ్యుకేషన్ లోన్స్ (సీజీఎఫ్ఎస్ఈఎల్) కింద భద్రత కల్పిస్తారు. బోర్డింగ్ పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల ప్రయాణ ఖర్చులకు, పుస్తకాలు, యూనిఫాం, విద్యా సామగ్రి కొనుగోలుకు, ట్యూషన్, హాస్టల్, పరీక్ష ఫీజు చెల్లింపునకు, ల్యాప్ టాప్, ఇతర ముఖ్యమైన పరికరాల కోసం విద్యా రుణాలను వినియోగించుకోవచ్చు.

# బిజినెస్



## ఈక్విటీ స్కీమ్స్‌లో ఆ రెండే టాప్..

## మూడు నెలలుగా రాబడి వరద



భారతదేశంలో పెట్టుబడిదారుల ఆలోచనలు మారుతున్నాయి. ముఖ్యంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. తమ పెట్టుబడిని రిస్క్ చేసి మరీ మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లెక్సీ-క్యాప్, మల్టీ-క్యాప్ ఫండ్స్ అనేవి రెండు ప్రసిద్ధ ఈక్విటీ ఆధారిత పథకాలు పెట్టుబడిదారులకు మంచి లాభాలు ఇచ్చారు. ఈ రెండూ ఏఎంఎఫ్ఐ విడుదల చేసిన డేటా ప్రకారం గత మూడు నెలల్లో గణనీయమైన నికర రాబడిని సాధించాయి.

ఏఎంఎఫ్ఐ మే 2025 డేటా ప్రకారం మల్టీ-క్యాప్ ఫండ్స్ నికర ఇన్‌ఫ్లో రూ. 2,999.29 కోట్లుగా ఉండగా, ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్స్ రూ. 3,841.32 కోట్లుగా వచ్చాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లు భారతీయ పెట్టుబడిదారులలో ఆదరణ పొందుతూనే ఉన్నందున, ఫ్లెక్సీ-క్యాప్, మల్టీ-క్యాప్ ఫండ్ల మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం అనేది పెట్టుబడి నిర్ణయాలకు చాలా ముఖ్యం. మల్టీ-క్యాప్ ఫండ్లు సెబీ నిర్దేశించిన నిర్మాణాన్ని అనుసరిస్తాయి. అంటే లార్జ్, మిడ్, స్మాల్-క్యాప్ స్టాక్‌లకు కనీసం 25 శాతం కేటాయింపుతో పొదుపు చేస్తాయి. ఈ నియమం కంపెనీ పరిమాణాలలో క్రమశిక్షణ కలిగిన వైవిధ్యతను నిర్ధారిస్తుంది. మార్కెట్ సర్కిల్స్‌లో పనితీరును సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అయితే ఈ నిర్మాణం మార్కెట్ మార్పులకు ప్రతిస్పందించడంలో ఫండ్ మేనేజర్‌కు ప్రాముఖ్యతను కూడా పరిమితం చేస్తుంది. ఇది అస్థిర దశలలో రిస్క్-రివార్డ్ తీవ్రతను పెంచుతుంది. 65 శాతం ఆస్తులు ఈక్విటీల్లో పెట్టుబడి పెట్టబడినంత వరకు ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్లు పూర్తి సౌలభ్యాన్ని అందిస్తాయి. ఫండ్ మేనేజర్లు మార్కెట్ పరిస్థితుల ఆధారంగా కేటాయింపులను సర్దుబాటు చేయవచ్చు . తిరోగమనాల సమయంలో లార్జ్-క్యాప్‌లపై పూర్తిగా దృష్టి పెట్టడం లేదా ర్యాలీల సమయంలో మిడ్-స్మాల్-క్యాప్‌లపై దృష్టి పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ క్యాప్స్ కంటే రంగాలు తరచుగా ముఖ్యమైనవిగా ఉంటాయి. ముఖ్యంగా స్వల్ప నుంచి మధ్యకాలిక వ్యాపారులకు నగదు అనేది చాలా కీలకంగా ఉంటుంది. అయితే రాబడికి సమయంతో పాటు కేటాయింపుకు సంబంధించిన ప్రాముఖ్యత ఉంటుంది. నియమాల ఆధారిత విధానంతో స్థిరమైన, సమతుల్య వైవిధ్యాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు మల్టీ-క్యాప్ ఫండ్లు అనువైనవని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ ట్రెండ్‌ల ఆధారంగా డైనమిక్ కేటాయింపును కోరుకునే వారికి ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్లు మరింత అనుకూలంగా ఉంటాయని వివరిస్తున్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ప్రెగ్నెన్సీలో తప్పకుండా తినాల్సిన లడ్డూలు..

## రుచికరమైన, సులభమైన ఈ రెసిపీ మీకోసం..!

గర్భం ప్రతి మహిళ జీవితంలో మధురమైన దశ. ఈ సమయంలో తల్లి శరీరానికి ఎన్నో పోషకాలు అవసరం. బిడ్డ ఎదుగుదలకు కావాల్సిన శక్తిని అందించడానికి సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఇలాంటివారి కోసమే స్పెషల్ లడ్డూ రెసిపీ తీసుకొచ్చాను. ఈ లడ్డూలు రుచితో పాటు శక్తిని కూడా ఇస్తాయి. తల్లికి కావాల్సిన శక్తిని, శిశువు ఎదుగుదల కోసం అవసరమైన పోషకాలను అందిస్తాయి. లడ్డూలను ఎందుకు తీసుకోవాలంటే.. గర్భధారణ సమయంలో శరీరానికి పోషకాల అవసరం పూర్తిగా మారుతుంది. ఈ సమయంలో తల్లి తీసుకునే ప్రతి ఆహారం బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అందుకే శక్తినిచ్చే, జీర్ణక్రియకు సహాయపడే, ఆరోగ్యాన్ని బలపరిచే లడ్డూలను అలవాటుగా తినడం మంచిది. ఇవి తక్కువ సమయంలో శక్తిని అందించే చిన్న స్నాక్ లా పని చేస్తాయి. ఈ లడ్డూలకు కావాల్సిన పదార్థాలు, వాటి ఉపయోగాల గురించి తెలుసుకుందాం. ఖర్జూరాలు.. ఇవి సహజంగా తీపిగా ఉంటాయి. కాబట్టి లడ్డూలో చక్కెర అవసరం లేకుండానే రుచికరంగా తయారవుతుంది. ఇవి ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలతో శక్తినిస్తాయి. బాదం, జీడిపప్పు, నువ్వులు, అవిసె గింజలు.. వీటిలో ఉండే మంచి కొవ్వులు, విటమిన్లు, ప్రోటీన్లు శరీరానికి అవసరమైన పోషణను అందిస్తాయి. ఇవి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడతాయి.డ్రై ఫ్రూట్స్.. ఎండు ద్రాక్ష , ఆప్రికాట్లు , అంజీర్ .. వంటి డ్రై ఫ్రూట్స్ లలో విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్తహీనత రాకుండా కాపాడతాయి.గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యానికి, జీర్ణక్రియకు ఈ లడ్డూలు చాలా మంచివి. వీటిని తయారు చేయడం కూడా సులభమే. ముందుగా ఖర్జూరాలు, మీకు నచ్చిన డ్రై ఫ్రూట్స్ లను చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇవి లడ్డూకు తీపిదనాన్ని ఇస్తాయి. ఆ తర్వాత బాదం, జీడిపప్పు, అవిసె గింజలు, నువ్వులు వంటి నట్స్ సీడ్స్ ను కొద్దిగా దోరగా వేయించి మెత్తగా పొడి చేసుకోవాలి.ఇప్పుడు కట్ చేసుకున్న డ్రై ఫ్రూట్స్, వేయించిన నట్స్ పొడి అన్నీ ఒకేసారి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న లడ్డూలుగా చేసుకోవాలి. మీకు ఇష్టమైతే డ్రై ఫ్రూట్స్ నట్స్ పరిమాణాన్ని పెంచుకోవచ్చు. ఈ లడ్డూలను గాలిపోని డబ్బాలో భద్రపరుచుకుంటే.. ఆకలి అనిపించినప్పుడు ఒకటి తింటే వెంటనే శక్తి వస్తుంది.మీరు లడ్డూలు తయారు చేసేటప్పుడు.. మీకు నచ్చిన పదార్థాలను కలుపుకోవచ్చు. ఉదాహరణకు మీకు బాదం కన్నా జీడిపప్పు ఎక్కువ ఇష్టమైతే దాన్ని ఎక్కువ వేసుకోవచ్చు. అయితే గర్భధారణ సమయంలో.. ఏ పదార్థాలు మీకు సరిపోతాయో తెలుసుకోవడానికి డైటీషియన్ లేదా డాక్టర్ ను అడగడం మంచిది. లడ్డూలు ఆరోగ్యానికి మంచివి కానీ మితంగా తీసుకోవడమే ఉత్తమం. రోజుకు ఒకటి లేదా రెండు సరిపోతాయి.ఆరోగ్యకరమైన ఈ లడ్డూలు గర్భిణులకు మంచివే. అయితే మీ ఆహారంలో ఏమైనా మార్పులు చేసే ముందు డాక్టర్ సలహా తప్పకుండా తీసుకోండి.



## మిస్ క్యారేజ్ తర్వాత జుట్టు ఎక్కువగా రాలుతుందా..?

## ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా..?



మిస్ క్యారేజ్ మహిళ జీవితంలో శారీరకంగా, మానసికంగా ఎంతో బాధ కలిగించే అనుభవం. గర్భం 20 వారాలు నిండకముందే గర్భం నిలబడకపోవడం మిస్ క్యారేజ్ అంటారు. ఇది జరిగాక శరీరంలో కొన్ని కీలకమైన హార్మోన్లు హఠాత్తుగా తగ్గిపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. వాటిలో ప్రధానమైనది జుట్టు రాలడం. ఇది వెంటనే ఆగిపోవడం కష్టం.. కానీ కొన్ని సహజ పద్ధతులతో మళ్లీ జుట్టు ఆరోగ్యంగా పెరిగేలా చేయవచ్చు.మిస్ క్యారేజ్ తర్వాత జుట్టు ఎందుకు ఎక్కువగా రాలుతుందంటే.. గర్భధారణ సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్లు అధికంగా ఉత్పత్తి అవుతాయి. ఇవి గర్భాన్ని నిలబెట్టడంలోనే కాకుండా.. జుట్టు పెరుగుదలపై కూడా ప్రభావం చూపుతాయి. గర్భ సమయంలో ఉండే అధిక ఈస్ట్రోజెన్ స్థాయిలు జుట్టు పెరిగే దశను పొడిగిస్తాయి. అయితే మిస్ క్యారేజ్ తర్వాత ఇవి ఒక్కసారిగా తగ్గిపోవడం వల్ల జుట్టు అకస్మాత్తుగా రాలిపోతుంది.హార్మోన్ల మార్పు వల్ల జుట్టు రాలే ప్రక్రియను టెలోజెన్ ఎఫ్లూవియం అంటారు. ఈ పరిస్థితిలో జుట్టు పెరుగుతున్న దశ నుంచి విశ్రాంతి దశలోకి వెళ్లిపోతుంది. సాధారణంగా ఈ దశలో ఉండే జుట్టు 3 నుండి 6 నెలల తర్వాత రాలిపోతుంది. మిస్ క్యారేజ్ అనేది శరీరానికి అకస్మాత్తుగా కలిగే ఒక షాక్ లాంటిది. దీని వల్ల ఈ టెలోజెన్ ఎఫ్లూవియం సమస్య వస్తుంది. మిస్ క్యారేజ్ భావోద్వేగపరంగా తీవ్రంగా కలచివేసే సంఘటన. దీని వల్ల ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ ఉత్పత్తి ఎక్కువవుతుంది. దీని ప్రభావంతో జుట్టు పెరుగుదల మందగిస్తుంది. అలాగే ఒత్తిడితో పాటు నిద్రలేమి, తినే అలవాట్లలో లోపం కూడా జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.గర్భం ఉన్న సమయంలో శరీరానికి ఎక్కువ పోషకాలు అవసరం. మిస్ క్యారేజ్ జరిగిన తర్వాత శరీరంలోని విటమిన్లు, మినరల్స్ నిల్వలు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఐరన్, బయోటిన్, బి గ్రూప్ విటమిన్లు, విటమిన్ డి వంటి లోపం జుట్టు రాలడానికి కారణమవుతాయి.మిస్ క్యారేజ్ తర్వాత జుట్టు రాలడం ఎంతకాలం ఉంటుందంటే.. టెలోజెన్ ఎఫ్లూవియం వల్ల వచ్చే జుట్టు రాలడం సాధారణంగా మిస్ క్యారేజ్ జరిగిన 3 నుంచి 6 నెలల తర్వాత మొదలవుతుంది. ఇది శరీరంలోని జుట్టు పెరుగుదల చక్రానికి అనుగుణంగా ఆలస్యంగా కనిపించవచ్చు. ఒకసారి జుట్టు రాలడం ప్రారంభమైతే.. అది 3 నెలల నుండి 6 నెలల వరకు కొనసాగవచ్చు. కొందరిలో ఈ కాలం ఎక్కువగా ఉండొచ్చు. ఇది పూర్తిగా వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి, ఆహారం, ఒత్తిడి స్థాయి మీద ఆధారపడి ఉంటుంది.జుట్టు రాలడం తగ్గించి, తిరిగి పెరగడానికి మార్గాలుపోషకాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలి.. జుట్టు ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను సక్రమంగా తీసుకోవడం ముఖ్యం. ప్రొటీన్లు (గుడ్లు, పప్పులు, కూరగాయలు, మాంసం), ఐరన్ (పాలకూర, కందులు, మాంసం), జింక్, బయోటిన్, విటమిన్లు వంటివి పుష్కలంగా ఉండే ఆహారం తీసుకో వాలి.శరీరానికి తగినంత నీరు ఇవ్వాలి.. నిరంతరం నీరు త్రాగడం, నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు కూరగాయలు తీసుకోవడం వల్ల జుట్టు పొడిబారకుండా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయండి.. ప్రతిరోజూ ధ్యానం, నడక, యోగా, లేదా ఇష్టమైన పనుల్లో పాల్గొనడం వంటివి మీ మనశ్శాంతికి ఉపయోగపడతాయి. అవసరమైతే కుటుంబ సభ్యుల సహాయం లేదా సైకాలజిస్టుల సహాయం తీసుకోవచ్చు.జుట్టుపై హింసాత్మక చర్యలు వద్దు.. హీట్ అప్లియన్స్, కెమికల్ కలర్ లు, జుట్టు స్ట్రెయిటెనింగ్, టైట్ గా ఉండే హెయిర్ స్టైల్స్ వంటివి తాత్కాలికంగా ఆపేయండి. జుట్టు బలహీనంగా ఉన్నప్పుడు ఇవి మరింత నష్టాన్ని కలిగించవచ్చు.జుట్టును మృదువుగా వాష్ చేయడం అలవాటు చేసుకోండి.. వేడి నీటితో తల కడగడం వల్ల తల చర్మంలోని సహజ నూనె పోయి జుట్టు బలహీనమవుతుంది. గోరువెచ్చని నీటితో తల కడగాలి. తడిగా ఉన్న జుట్టును వెంటనే దువ్వకుండా.. ఆరిన తర్వాత మృదువుగా దువ్వుకోవాలి.తలకు ఆయిల్ మసాజ్ ప్రయోజనకరం.. వారానికి రెండు సార్లు కొబ్బరి నూనెతో తలకు మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది జుట్టు మూలాలను బలపరిచే సహజ మార్గం.మిస్ క్యారేజ్ తర్వాత జుట్టు రాలడం సహజమే. కానీ ఇది ఎక్కువకాలం కొనసాగితే లేదా పెరుగుదల తిరిగి రాకపోతే.. డెర్మటాలజిస్టును సంప్రదించడం మంచిది. వారు మీకు అవసరమైన చికిత్సలు, పోషకాలకు సంబంధించిన సప్లిమెంట్లు లేదా మినోక్సిడిల్ వంటి మందులు సూచించగలరు.

## సాయి మందిరంలో సబ్ కలెక్టర్, తహశీల్దార్ పూజలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 18/ అక్షరం న్యూస్ : జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీశ్రీశ్రీ భద్రాచల షిరిడి సాయి బాబా వారి మందిరాన్ని గురువారం నాడు భద్రాచలం సబ్ కలెక్టర్ తొలిసారిగా దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో వారిని ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ ఆహ్వానించి వారి గోత్రనామాలతో అర్చన ఆశీర్వచనం అనంతరం శాలువాతో సత్కరించి బాబా వారి చిత్రపటాన్ని అందజేశారు. అలాగే భద్రాచలం తహసిల్దార్ డి, వెంకటేశ్వరరావు గురువారం మధ్యాహ్నం బాబా వారిని దర్శించుకున్నారు, వారిని కూడా ఆలయ మర్యాదలతో ఆహ్వానించి శాలువా పూలదండతో సత్కరించారు. మధ్యాహ్న హారతిలో తాసిల్దార్ చేత హారతి పట్టించారు. బాబా వారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గోర్ల వెంకటేశ్వరరావు, ఆర్ ఐ నరసింహారావు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిరంతరం మొక్కలు నాటుతూ, పర్యావరణాన్ని కాపాడుతున్న గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

**సబ్ కలెక్టర్ శ్రీ మృణాల్ శ్రేష్ఠ ఐ.ఏ.యస్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 18 /అక్షరం న్యూస్ : డిగ్రీ కళాశాల ప్రక్కన ఉన్న కరకట్టపై, గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఐ.ఏ.యస్. మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ,ఎటువంటి లాభాపేక్షలేకుండా నిరంతరం మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న గ్రీన్ భద్రాద్రి సంస్థ సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని, మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు. గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, పాస్ట్ ప్రెసిడెంట్స్ పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, గంగాధర వీరయ్య, బిర్రు సుధాకర్, రామరాజు, సుభాష్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సేవాపక్షంలో భాగంగా గోదావరి మాత విగ్రహ పరిసర శుభ్రత.. స్వచ్ఛభారత్ శ్రమదాన్ నిర్వహణ



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 18 /అక్షరం న్యూస్ : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న బీజేపీ సేవాపక్షం %-% 2025 కార్యక్రమాల్లో భాగంగా, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గోదావరి మాత విగ్రహం పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీ కుంజా ధర్మా మాట్లాడుతూ కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి స్థాపించిన గోదావరి మాత విగ్రహం మనకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, జీవనాధార ప్రాధాన్యత కలిగినది. అలాగే భద్రాచలంలాంటి పవిత్ర క్షేత్రంలో నది పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా మనం భవిష్యత్తు తరాల కోసం సంప్రదాయాన్ని కాపాడుతున్నాం.అదే విధంగా దేశవ్యాప్తంగా 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు జరుగుతున్న సేవాపక్షం ఉద్దేశం ప్రజల్లో సేవా భావనను పెంచడం. ఈ కాలంలో రక్తదానం శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, శుభ్రతా డ్రైవ్‌లు, మొక్కలు నాటడం వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అదే క్రమంలో గోదావరి తీర శుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చాం, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా నాయకులు నిదదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, సేవా పక్షం కన్వీనర్ ముత్యాల చంద్రశేఖర్, కో కన్వీనర్ పేరం ఉపేందర్, శేరు శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు మలిశెట్టి రాంమోహన్ రావు, పి.సి. కేశవ్, ఓబీసీ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు గార్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఎఐటియుసి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఐ ఎన్ టి యు సి నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /18 సెప్టెంబర్ / అక్షరం న్యూస్ : ఏఐటీయూసీ నాయకులు ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వారిపై అనుచిత పాట రాసి చర్వాణి మాధ్యమంలో పెట్టి శునక ఆనందం పొందుతున్నారు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ పక్కనగల చౌరస్తానందు ఐ ఎన్ టి యు సి నాయకుల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడమైనది. నిరసన వ్యక్తం చేస్తూ వక్తలు మాట్లాడుతూ వ్యక్తిగత అనంన చేయడం మంచిది కాదని హెచ్చరించడం జరిగింది భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసినచో ఐఎన్టియూసీ సహించబోదని మీకు కార్యక్రమం ద్వారా హెచ్చరిస్తున్నాం, ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,మరియు కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతంబరావు, జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు, మరియు సెంట్రల్ కమిటీ బ్రాంచ్ కమిటీ, ఫిట్ సెక్రెటరీలు, బ్రాంచ్ సెక్రటరీలు ఆ%ఎ%ల్ కమిటీ మెంబర్స్, పాల్గొని ఈ యొక్క దిష్టిబొమ్మ కార్యక్రమం విజయవంతం చేశారు.



# తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులు మాత్రమే

- సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి
- తెలంగాణ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలి
- సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి
- సిపిఐ ఎం 14వ వార్డ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 18 /అక్షరం న్యూస్ : భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పూసి తెలంగాణ పోరాట చరిత్రను బిజెపి అవమానిస్తుందని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక అశోక్ నగర్ కొత్త కాలనీ 14వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1951 వరకు జరిగిన రైతాంగ సాయుధ పోరాటం లో 4,000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అసువులు భాసారని అన్నారు. ఆ పోరాటం ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగిందని భూస్వాములకు దొరలకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటాన్ని మతాలకు మధ్య జరిగిన యుద్ధం లా బిజెపి వక్రీకరించడం సరైంది కాదని నర్సారెడ్డి హితవు పలికారు. పుచ్చలపల్లి సుందరయ్య నుండి ఎంతోమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపించారని తెలంగాణ వీరోచిత పోరాటానికి నిజమైన వారసులు కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటితరం యువతకు తెలియజేసేందుకు ఈనెల 10 నుండి 18 వరకు సిపిఐ ఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ సభలలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ చరిత్రను తెలుసుకోవాలని కోరారు

**సాయుధరైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలి..గడ్డం స్వామి సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి**

నీళ్లు నియామకాల కోసం తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాలు జరిగాయని ఎంతోమంది తమ ప్రాణాలను బలి చేసుకొని స్వరాష్ట్రను సాధిస్తే గతంలో పాలించిన కెసిఆర్ నేడు ప్రజాపాలన చెప్పుకుంటున్న కాంగ్రెస్ రెండు ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుందని ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించడమే సాయుధ పోరాట అమరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. దొడ్డి కొమరయ్య నుండి చిట్యాల ఐలమ్మ వరకు ఎంతోమంది కమ్యూనిస్టు యోధులు వీర తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులయ్యారని అన్నారు నీ బాంచన్ దొర అని కాళ్లు మొక్కిన చేతులే తుపాకీలు పట్టి దొరల గడీలను బద్దలు కొట్టాయని అటువంటి పోరాట వీరులకు కమ్యూనిస్టులు నిజమైన వారసులని గడ్డం స్వామి స్పష్టం చేశారు. తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ విమోచన దినం,విద్రోహ దినం అనే రకరకాల పేర్లతో మతాల మధ్య చిచ్చులు పెట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ శాఖ కార్యదర్శి గోవర్ధన రూన్సీ ఎర్రం శెట్టి పూర్ణిమ డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు స్థానిక నాయకులు చెన్నూరి వెంకటరమణ భవాని రాము జానకమ్మ లక్ష్మీ కన్నమ్మ హైమావతి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన కుటుంబాల జీవనోపాధికి కృషి చేస్తున్నాము ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 18 /అక్షరం న్యూస్ : దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనుల సంక్షేమానికి మరియు గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలు నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు అందించి వారి జీవనోపాధికి కృషి చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ దిసోం సంస్థ తరపున వచ్చిన బృందానికి తెలిపారు. గురువారం నాడు తన చాంబర్లో జార?ండ్ రాష్ట్రం దిసోమ్ సంస్థ నుండి వివిధ రాష్ట్రాలకు చెందిన 25 మంది యువ విద్యార్థులు భద్రాచల ఐటిడిఏ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి పరిశీలనకు వచ్చి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఐ తన ఛాంబర్ లో కలిసి వారు పరిశీలన చేసిన ప్రదేశాల గురించి క్లుప్తంగా వివరించారు. గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న గిరిజన సంక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన మహిళలకు సబ్బులు, మిల్లెట్ బిస్కెట్స్, నాప్కిన్ వంటి వస్తు తయారీ యూనిట్లను, న్యూట్రి బాస్కెట్, చిక్కి యూనిట్, దాల్ మిల్, బ్రిక్స్ తయారీ, న్యూట్రి డైమిక్స్, ఇప్పపువ్వు లడ్డు యూనిట్ మరియు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పై చదువుల కొరకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పథకాల ద్వారా గిరిజనుల కొరకు వివిధ రకాల సంక్షేమ పథకాలు అందించి వారిని ఆర్థికంగా తీర్చిదిద్దు తున్నామని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యను పునాది నుండి బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్ మరియు కెరీర్ గైడెన్స్ ఇతర కార్యక్రమాల ద్వారా ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నామని, వై టి సి ద్వారా నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు పలు అంశాలలో స్వయం ఉపాధి శిక్షణ నుంచి ఉపాధి రంగాల వైపు ప్రోత్సహిస్తున్నామని, ఆదివాసుల సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కృషి చేస్తున్నామని, గిరిజన సంస్కృతి రాబోయే తరానికి తెలిసే విధంగా గిరిజన మ్యూజియం ఏర్పాటు చేశామని, గిరిజనుల యొక్క గోత్రాలు స్వీకరించి ఇవేవేల్లు గ్రంధాన్ని రూపొందిస్తున్నామని, ఎక్కువ శాతం ఐటిడిఏ ద్వారా నిరుపేద గిరిజన కుటుంబాల సంక్షేమానికి పాటుపడు తున్నామని అన్నారు. దిసోమ్ సంస్థ స్థాపకులు బిరేన్ భాటు మాట్లాడుతూ దిసోమ్ సంస్థ విద్యార్థులు 15 నెలలు దేశ పర్యటనలు చేస్తూ వివిధ ప్రాంతాల్లోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకుంటారని, భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం అద్భుతంగా తీర్చిదిద్దారని, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదివాసి ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రం నుండి గిరిజ మావిలన్, అస్సాం రాష్ట్రం నుండి మిజింగ్ నర్జర, మహారాష్ట్ర నుండి మునిర్, ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీను సోడే మరియు లెనిన్ సోడే, ఇండిజెనెస్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నుండి పాయం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ తరలివెళ్లిన జేబీపీ శ్రేణులు





### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/18 సెప్టెంబర్/ అక్షర న్యూస్:
కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయాలని ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలనే డిమాండ్ తో జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విజయవాడలో ధర్నాచౌక్ లో జరిగే మహాధర్నా కార్యక్రమానికి కొత్తగూడెం నుండి జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఆధ్వర్యంలో భారీ వాహన శ్రేణితో విజయవాడ బయలుదేరారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి వైద్య విద్యను అందించాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన మెడికల్ కళాశాలలలో 12 మెడికల్ కళాశాలలను పి.పి.పి పద్ధతిన ప్రైవేటుపరం చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలని కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ అనుబంధ మతోన్మాద బీజేపీ ప్రభుత్వం దశలవారీగా రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని,భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేస్తున్నారని,బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలే కాకుండా అగ్రవర్ణాలలోని పేదలకు కూడా నష్టం వాటిల్లే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని,దీన్ని మేధావులు విద్యావంతులు యువకులు విద్యార్థులు కూటమి ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను ఎండగట్టాలని కోరారు కూటమి ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కొరకు తీసుకొచ్చిన జీ.ఓ ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిజెబీపీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,వినయ్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మిట్ట నరసింహారావు,పోలే కనకరాజులి పాల్గొన్నారు.

# ఏ ఐ టీ యూ సి నాయకులారా ఖాబర్దార్!

- **కార్మికుల రక్తంత్రాగే పిశాసులారా జాగ్రత్త!!**
- **ఐ ఎన్ టీ యూ సి సెక్రెటరీ జనరల్ మరియు కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ**
- **జనక్ ప్రసాద్ ను అకారణంగా విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతాం!!!**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 18 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :
సింగరేణి గుర్తింపు సంగం ఎన్నికలలో గుర్తింపు సంగంగా ఎన్నికైన తర్వాత కార్మికుల సమస్యలు తీర్చడంలో మొకం చాటేసి, కార్మికులకు అందుబాటులో లేని ఏ ఐ టీ యూ సి నాయకులు ఐ ఎన్ టీ యూ సి నాయకులను విమర్శించడం సరిఅయినది కాదని హెచ్చరిస్తున్నాం.

కొత్తగూడెం ఐ ఎన్ టీ యూ సి కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఐ ఎన్ టీ యూ సి. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి. త్యాగరాజన్ గారు మాట్లాడుతూ హైదరాబాద్ లో ది. 12.09.2025 న జరుగవలసిన స్ట్రక్చర్ సమావేశానికి హాజరుకాకుండా కార్మికుల సమస్యలపై ఏమీ మాట్లాడకుండానే వేణుదిరిగి వెళ్లిపోయిన ఏ ఐ టీ యూ సి నాయకులకు ఐ ఎన్ టీ యూ సి సెక్రటరీ జనరల్ మరియు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ విమర్శించే హక్కులేదని ఘాటుగా విమర్శించారు.

స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి అధికారులతో సమావేశమై కార్మికులకు రావాల్సిన లాబాలవాటా, కార్మికులకు సంబంధించిన మారుపేర్ల సమస్య, వివిధ కారణాలతో డిస్మిస్ అయిన కార్మికుల గురించి, మెడికల్ అన్ఫిట్, ట్రాన్ఫ్ఫర్ పాలసి ఇంకా యితర సనస్యలపై చర్చించి, పరిష్కరించవలసిఉండగా మాట్లాడలేక, చేతకాక, తోక ముడుసుకొని వేణుదిరిగి పారిపోయిన ఏ ఐ టీ యూ సి నాయకులకు ఐ ఎన్ టీ యూ సి నాయకులను నిలదీసే ధైర్యం ఎక్కడిదని ప్రశ్నిస్తున్నాం. 50 సంవత్సరాలకు పైబడి కార్మిక రంగంలో విశిష్ట సేవలందిస్తూ, కార్మికుల మనసులను గెలుసుకున్న నాయకుడు, అనునిత్యం సింగరేణి కార్మికుల, ఉద్యోగుల, కాంట్రాక్టు %ం%ర్మికుల శ్రేయస్సుకై, సంస్థ మనుగడకై శ్రమిస్తున్న కార్మిక నాయకుడు శ్రీ జనక్ ప్రసాద్ గారు.

అనాదిగా సింగరేణి కార్మికుల రక్త మాంసాలను తింటున్న ఏ ఐ టీ యూ సి రక్తపింజరులారా ఇదే మా హెచ్చరిక౹-భవిష్యత్తులో నిరాధారమైన, నిర్మానాత్మకాంకాని విమర్శలు చేస్తే సాహించేదిలేదు, మీకు తగిన విదంగా బుద్ధి చెప్పడానికి ఐ ఎన్ టీ యూ సి సిద్ధంగా వుంది. కార్మికులు మీకు గుర్తింపు సంగంగా పట్టం కడితే మీరు వారి సమస్యల పరిస్కారానికి పాటుపడకుండా సొంత పనులు చేసుకుంటూ, స్వలాభాపెక్షతో కార్మికులను, వారి కళలను విస్మరిస్తున్నారు. మీ వ్యవహారమంతా కార్మికులు, ఉద్యోగులు గమనిస్తూనే ఉన్నారు. సమయం వచ్చినప్పుడు కార్మికుల కోపాగ్నికి, తీర్పుకు ఏ ఐ టీ యూ సి నాయకులైన మీరు, మీ యూనియన్ బలికాకా తప్పదని హెచ్చరిస్తున్నాం ఐ ఎన్ టీ యూ సి ని కానీ ఐ ఎన్ టీ యూ సి నాయకులను కానీ విమర్శించడం మానుకోవాలని మరో మారు హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో శ్రీ సి. త్యాగరాజన్ గారితో పాటుఐ ఎన్ టీ యూ సి ప్రధాన కార్యదర్శి కేడం ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి. రాజేశ్వర్ రావు,ఏరియా ఉపాధ్యక్షులు ఎండి. రజాక్,కార్పోరేట్ ఉపాధ్యక్షుడు ఎస్. పీతాంబర్ రావు,ఏరియా చీఫ్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎస్. కె. గౌస్,ఐ ఎన్ టీ యూ సి నాయకులు జి. సీతారం, సకినాల సమ్మయ్య, ఎస్. మధుసూదన్ రావు (చిన్ని), ఎం. శ్రీనివాస్, కె. వెంకటస్వామి, ఎం. డి. జానీ ఇక్బాల్,మహబూబ్ పాషా బోలె మియా, జె.రాయమల్లు, ఎస్. రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 18(అక్షరం న్యూస్)
ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చీమ శ్రీనివాస్ ఓదెల మల్లన్న ఆశీస్సులతో నూరేళ్లు ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ , రాష్ట్రంలోని ఉద్యమకారులను ఏకం చేస్తూ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని , ఆ భగవంతుని దీవెనతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పడి అవుతుందని తెలిపారు... ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య ,గాజుల శివశంకర్ , కందుల అశోక్ పటేల్ ,గుండేటి అశోక్ ,మామిడిసెట్టి శంకరయ్య ,మాటూరి ఎల్లయ్య ,అసరి కొమురయ్య , గాజుల శ్రీచరణ్ ,గంధం రవి , ఈదా కిషోర్ ,పల్లపు మల్లేష్,కర్రే ప్రభాకర్ రెడ్డి , వేల్పుల కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# నేత్రదాత కు ఘనంగా సంస్మరణ సభ



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 18(అక్షరం న్యూస్) ఓదెల గ్రామంలో నీ ఇటీవల అనారోగ్యంతో అనంతలక్ష్మి మృతి చెందగా మృతురాలి నేత్రాలను సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దానం చేశారు నేడు 11వ రోజు సందర్భంగా మృతురాలు అనంతలక్ష్మి స్వగృహంలో ఘనంగా సంస్కరణ సభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై దికొండ రమేష్ హాజరై మృతురాలి కుటుంబ సభ్యులకు సదా ఆశ ఫౌండేషన్ జ్ఞాపకం అందజేశారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ
, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు కోడండ్లు నారాయణ -కొమురక్క,సమ్మయ్య -రాజక్క మనుమలు మనుమరాడ్లు రంజిత్ మమత సంతోష్ కీర్తన శ్రీకాంత్ అఖిల లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సదాశయ ఫౌండేషన్ బాధ్యులు డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో 250 పైగా ఓదెల మండలంలో నేత్ర దానాలు జరగడం, వలన ఓదెల మండలం రాష్ట్రంలో ప్రత్యేక స్థానం వహించడం అభినందించదగిన విషయమన్నారు. సమాజహితాన్ని కాంక్షించి నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత అనంతలక్ష్మి కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ సభ్యులు క్యాతం మల్లేశం. అల్లం సతీష్ ఎంబాడి కుమార్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ప్రచార కార్యదర్శి వాసు గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్ అభినందనలు ధన్యవాదాలు కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు అల్లం సతీష్ పాల్గొన్నారు

# మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 18 అక్షరం ప్రతినిధి శేరిలింగంపల్లి మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన నివాసం దగ్గర కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని షేక్ చాంద్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు.

# విలాసాగర్ గ్రామంలో అక్రమ ఇసుక దందా


- **హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో కార్డన్ సర్చ్**
- **ఎలాంటి పత్రాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలింపు**





కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 18/అక్షరం న్యూస్:
జమ్మికుంట మండలం, విలాసాగర్ గ్రామంలో అక్రమ ఇసుక దందా జరుగుతుందన్న సమాచారం తెలుసుకున్న పోలీసులు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, సివిల్ పోలీసులతో కలిసి కార్డన్ సర్చ్, కమ్యూనిటీ పోలీస్సింగ్ నిర్వహించారు. విలాసాగర్ గ్రామంలో జమ్మికుంట పోలీస్ సిబ్బంది గ్రామంలో తనిఖీ చేయగా, ఎలాంటి పత్రాలు లేని 15 ట్రాక్టర్లు, 15 అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి 30 ట్రాక్టర్ లను జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు తరలించారు. హుజురాబాద్ ఏసిపి మాధవి ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమాదాస్పదంగా కనబడితే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ గాని డయల్ 100 గాని సమాచారం అందించలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట పట్టణ రూరల్, సిఐలు ఎస్ రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ, హుజురాబాద్, ఇల్లందకుంట, వీణవంక ఎస్సైలు రాధాకృష్ణ, క్రాంతి కుమార్ ,తిరుపతి, సతీష్., స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ



హైదరాబాద్:సెప్టెంబర్18అక్షరం న్యూస్
తెలంగాణ ఆర్టీసీలో డ్రైవర్ శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీస్ నియామక మండలి బుధవారం సాయంత్రం నోటిఫికేషన్ జారీ చేసింది, మొత్తం ఉద్యోగుల సంఖ్య 1,743 కాగా. ఇందులో డ్రైవర్ కొలువులు ఒక 1,000స్రామిక్ పోస్టులు 743 ఉన్నాయి, అక్టోబర్ 8వ తేదీ నుంచి 28వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులను ఆన్లైన్లో స్వీకరించనున్నారు. గతంలో ఈ పోస్టులను ఆర్టీసీ సంస్థ నే ఈ ఉద్యోగాల్ని భర్తీ చేసేది,కాని ఇప్పుడు ఈ డ్రైవర్, శ్రామిక్, పోస్టుల భర్తీని పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ కు అప్పగించారు. డ్రైవర్ పోస్టులకు 22 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వరకు శ్రామిక్ ఉద్యోగాలకు 18 నుంచి 30 సంవత్సరాల వరకు వయోపరిమితి ఉంది, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు మూడేళ్లు వయోపరిమితి సడలింపు ఉంటుంది.

### నోటిఫికేషన్ వివరాల్లోకి వెళ్తే..

డ్రైవర్ ఉద్యోగాలకు జీతం రూ.29,960 నుంచి స్టార్ట్ అవుతుందని పేర్కొన్నారు. ఇక శ్రామిక్ పోస్టులకు నెలకు జీతం రూ.16,550 నుంచి రూ.45,030 వరకు ఉంటుందని తెలిపారు.

## సిపిఐ పార్టీ సీనియర్ నాయకురాలు మృతి



**పలువురు నాయకులు పరామర్శ**

జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 18 : మండలంలోని బానాజీ పేట గ్రామంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకురాలు ఉడుగుల లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, సిపిఐ పార్టీ మండల కమిటీ బాద్యులు గురువారం గ్రామానికి చేరుకొని లింగమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.లింగమ్మ మృతి పట్ల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి సంతాపాన్ని వ్యక్తం చేసారు.,ఆమె మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని అయన అన్నారు. పరామర్శించిన వారిలో సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి ముప్పిడి ఎల్లయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం,ఉడుగుల జయమ్మ,శాడ ఎల్లయ్య,కందుకూరి శోభన్ బాబు,గొరిగే శ్రీశైలం,ఉడుగుల నరసయ్య,నాగయ్య,శీను తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 18(అక్షరం న్యూస్)

ఓదెల మండలం కొలనూర్ గ్రామంలోని ఎంపీపీస్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం నుండి ప్రీ-ప్రైమరీ విద్యా కార్యక్రమం ప్రారంభమవుతున్న సందర్భంగా, ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టులు కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయబడనున్నాయి.ఇన్స్ట్రక్టర్ పోస్టుకు కనీస అర్హత ఇంటర్మీడియట్, ఆయా పోస్టుకు కనీస అర్హత 7వ తరగతి గా నిర్ణయించబడింది. ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు 21-09-2025లోపు దరఖాస్తులు సమర్పించవలసిందిగా పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వి. పద్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

- **యూరియా సరఫరాలో నిర్లక్ష్యం**
- **కేంద్రమాజీమంత్రి వేణుగోపాలాచారి**

ఆదిలాబాద్ ,సెప్టెంబర్18 (అక్షరం న్యూస్)

యూరియా విషయంలో స్పష్టత లేని కేంద్రం, రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం వహించిందని మాజీకేంద్రమంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రాష్ట్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నా కేంద్రం ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రకటన చేయలేదన్నారు. దీనికితోడు రాష్ట్రంలోని బిజెపి ఎంపిలు, మంత్రులు అనవసరంగా నోరు పారేసుకోవడం సరికాదన్నారు. ఇకపోతే కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపైన, హామీలపైన స్పష్టత ఇవ్వడంలో విఫలమైన కేంద్రంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. యూరియాపై ఎందుకు స్పష్టత ఇవ్వరని అన్నారు. ఇప్పుడు దేశంలో ఆహార కొరతకు, ధాన్యం రేట్లు పెరగడానికి కారణం ఎవరని అన్నారు. తెలంగాణ పండించిన ధాన్యాన్ని బేషరతుగా కొనివుంటే ఇవాళ ఇంతటి సంక్షోభం వచ్చి ఉండేది కాదన్నారు. ఇంతకాలం తాము సంయమనంతో వ్యవహరించామని అన్నారు. తమ ఎంపిలు పార్లమెంటులో పోరాడినా లాభం లేకుండా పోయిందన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. నిధుల విడుదలలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. తెలంగాణలో హుంకరిస్తున్న నేతలు ఈ నేలకు ఏంచేశారో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. అనేక విషయాల్లో కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. ఈ సమస్య తెలంగాణకు సంబంధించిందే కాదని.. దాదాపు చాలా రాష్ట్రాలకు సంబంధించిందన్నారు. ఆర్థిక సంఘం బకాయిలు, గ్రామీణాభివృద్ధి నిధులు తక్షణమే విడుదల చేయాలని కొత్త ప్రభాకర్ రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.

## అనేక గ్రామాల్లో తొలగని బురద

- **సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం**
- **సవాల్‌గా మారిన పారిశుద్య నిర్వహణ**

ఏలూరు,సెప్టెంబర్18 (అక్షరం న్యూస్)

ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాలం వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవలి వర్షాలు వరదల కారణంగా పలుప్రాంతాలు కంపు కొడుతున్నాయి. అనేక లంకగ్రామాలు, విలీన మండలాల గ్రామాలు ఇంకా బురదలోనే ఉన్నాయి.ప్రజలు దీంతో సహవాసం చేస్తూ అవస్థలు పడుతున్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి ఇటీవల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్ధ్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు.

# గోదావరిఖనిలో నాలుగు చౌరస్తాల్లో హై మాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 1.25 కోట్లతో ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్లను రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. రమేష్ నగర్, తిలక్ నగర్, ఫైవ్ ఇంక్ లైన్ చౌరస్తా, సింగరేణి స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్లను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ),రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ తో కలిసి ప్రారంభించారు. నగరంలో 25 ముఖ్య కూడళ్లలో ఈ హై మాస్ట్ లైట్లను ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు.





# మహిళలపై అకృత్యాలకు చర్యలేవీ

**కఠినంగా శిక్షలు వేస్తేనే మార్పు సాధ్యం**

అమరావతి,సెప్టెంబర్18((అక్షరం న్యూస్)

ఇటీవల నల్లగొండలో ఫోక్సో కోర్టులు రేపిస్టులకు జైలుశిక్షలు వేశాయి. సీవిత ఖైదు విధించాయి. అయితే ఇవన్నీ ఆలస్యంగానే అమలవుతున్నాయి. కఠిన శిక్షలు వెంటనే అమలు కావాల్సిన అసవరం ఉంది. ఎన్ని కఠిన చట్టాలను తీసుకుని వచ్చినా లైంగిక వేదింపులు, ప్రేమదాడులు ఆగడం లేదు. అలాగే వరుస ఘటనలు ఎపిలో ఆందోళన కలిగిస్తున్నాయి. మృగాళ్ల కారణంగా ఆడపిల్లలకు భయం కలుగుతోంది. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు మరింత క్షోభకు గురవుతున్నారు. ఇప్పుడు భయపడేలా పరిస్థితులు దాపురించాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ కఠిన చట్టాలపై ఆలోచన చేయాలి. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా చట్టాన్ని రూపొందించాలి. దీనిని నిర్ధారించే ఆధారాలున్నప్పుడు 21 రోజుల్లోనే తీర్పు ఇచ్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవాలి. మహిళలపై అత్యాచారానికి పాల్పడితే అతి త్వరగా నిందితులకు మరణశిక్ష పడేలా చట్టం తీసుకుని రావాలి ఇటువంటి కేసుల్లో నిందితులను దోషులుగా నిర్ధారించే ఆధారాలున్నప్పుడు మూడు వారాల్లోగా అంటే 21 వర్కింగ్ డేస్ ల్లో తీర్పు వచ్చేలా క్రిమినల్ లా చట్టంలో మార్పులు తేవాలి.. కానీ ఇటీవలి ఘటనలు మృగాళ్లలో భయాన్ని కలిగించడం లేదని తెలిస్తోంది. ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరకారించందనో లేక తనను ప్రేమించడం లేదనో లేకపోతే..ఒంటరి అమ్మాయిలను లేదా మహిళలను లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోతున్నారు. రేప్‌లు చేయడం, హత్యలు చేయడం చాలా సులువైన



పనిగా చూస్తున్నారు. మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయాలి. అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు వంటి హింసాత్మక ఘటనల్లో నేరాల విచారణకు ప్రతి జిల్లాల్లోను ప్రత్యే కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వాలు ముందుకు రావాలి. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా బాధిత మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలకు అడ్డుకట్టవేసేలా చట్టాన్ని రూపొందించాలి. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టింగ్‌లు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలి. నిజానికి ఆడవాళ్లపై అకృత్యాలు జరిగిన వెంటనే ఉపశమనం కలిగే చట్టం రావాలని తల్లిదండ్రులు, ప్రతి మహిళ, చెల్లి, ప్రతి ఇంట్లోని ఆడపిల్ల ఎదురు చూస్తోంది. ప్రభుత్వం కఠిన చట్టంతో మహిళలకు భద్రత ఇస్తోందన్న భరోసా రావాలి. అయితే చట్టాలు ఉన్నా ప్రజల్లో మార్పులు మాత్రం రావడం లేదు. దుండగులను కఠినంగా అణచివేస్తే తప్ప మహిళలకు రక్షణ ఉండదని తేలిపోయింది. కఠినంగా అణచివేత చర్యలకు ఉపక్రమించాలన్ని సర్వత్రా విజ్ఞప్తులు వస్తున్నాయి. భయం కలిగేలా పోలీసులు వ్యవహరించాలని కూడా యువతులు కోరుకుంటున్నారు.

# ఐసీసీ నెం.1 బౌలర్ గా నిలిచిన వరుణ్ చక్రవర్తి

భారత ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తానం ఆసక్తికరంగా సాగింది. నాలుగేళ్ల కిందట యూఏఈలో జరిగిన టీ20 ప్రపంచకప్ 2021 మ్యాచ్ లో పాకిస్థాన్ చేతిలో ఘోర ప్రదర్శన చేసి జట్టు నుంచి ఉద్వాసనకు గురైన వరుణ్.. ఆ తర్వాత మూడేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ కు ఆడలేకపోయాడు. అయితే గత ఏడాది నవంబర్ నుంచి అంతర్జాతీయ టీ20ల్లోకి రీ ఎంట్రీ ఇచ్చి సత్తా చాటుతున్నాడు. కేవలం పది నెలల్లోనే ఈ ఫార్మాట్లో నెం.1 స్తానాన్ని దక్కించుకున్నాడు. తాజా ఐసీసీ టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్ లో తను నెంబర్ వన్ పొజిషన్ కు చేరుకున్నాడు. దీంతో ఈ ఘనత సాధించి మూడో భారత బౌలర్ గా రికార్డులకెక్కాడు. గతంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ మాత్రమే ఈ శిఖర స్తానాన్ని చేరుకుని, చరిత్ర సృష్టించారు. తాజాగా ఆ జాబితాలోకి వరుణ్ చేరుకోవడం పట్ల భారత అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.నిజానికి 2021 ప్రపంచకప్ లో తొలిసారి పాక్ చేతిలో ఇండియా ఓడిపోయింది. ఆ మ్యాచ్ లో ఏకంగా పది వికెట్ల తేడాతో ఇండియా పరాజయం పాలై, ఆ తర్వాత ఏకంగా టోర్నీ నుంచే లీగ్ దశలో నిష్క్రమించింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ చేసిన వరుణ్ పై చాలా విమర్శలు వచ్చాయి.



మిస్టరీ స్పిన్నర్ గా బరిలోకి దిగిన వరుణ్ ను పాక్ ప్లేయర్లు అలవోకగా ఎదుర్కొన్నారు. దీంతో తన కంటే తమ గల్లీ బౌలర్లు బాగా బౌలింగ్ చేస్తారని, తను మిస్టరీ స్పిన్నర్ అనడం జోక్ గా ఉందని పలువురు పాక్ మాజీలు వేళాకోళం చేశారు. అయితే అప్పటి అవమానం నుంచి బౌన్స్ బ్యాక్ అయిన వరుణ్.. సైలెంట్ గా సత్తా చాటాడు. గతేడాది నవంబర్ లో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్ లో వరుణ్ ఆకట్టుకున్నాడు. అద్భుతమైన ఆటతీరుతో ఆ సిరీస్ లో మెరిశాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ తో జరిగిన టీ20ల్లోనూ సత్తా చాటాడు. ఫైవ్ వికెట్ హాల్ ప్రదర్శన తోనూ తన సత్తా చాటాడు. ఆ తర్వాత ఏకంగా వన్డే జట్టులోకి వచ్చి, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించిన భారత జట్టులో సభ్యునిగా కీలకంగా మారాడు. ఈ క్రమంలో టీ20, వన్డే జట్టులో తన స్తానాన్ని పదిలం చేసుకున్నాడు. తాజాగా యూఏఈలోనే జరుగుతున్న ఆసియా కప్ లో తొలి రెండు మ్యాచ్ ల్లో రెండు వికెట్లు తీసి, నెం.1 బౌలర్ హెూదాను దక్కించుకున్నాడు. నాడు యూఏఈలో హ్యూమిలేషన్ కు గురైన వరుణ్.. తాజాగా అదే గడ్డపై అటు చాంపియన్స్ ట్రోఫీ, ఇటు నెం.1 బౌలర్ కిరీటాలను ధరించాడు. రాబోయే రోజుల్లో టీమిండియా ఆడే మూడు ఫార్మాట్లలోనూ తను సభ్యునిగా కావాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు.

# కుటుంబ గొడవలతో మౌనంగా ఉన్నా

**దక్ష ప్రమోషన్‌లో వెల్లడించిన మంచు లక్ష్మి**



ఇంట్లో ఎవరు హిట్ అందుకున్నా.. అది అందరి విజయంగా భావించి ఆనందిస్తానని నటి మంచు లక్ష్మి అన్నారు. తన తండ్రి మోహన్‌బాబుతో కలిసి ఆమె నటించిన యాక్షన్ చిత్రం 'దక్ష' 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రచారంలో ఆమె బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమ కుటుంబంలో జరిగిన గొడవలపై మాట్లాడారు. మిరాయ్' విజయాన్ని నేను కూడా ఎంజాయ్ చేస్తున్నాను. కుటుంబంలో ఎవరికి సక్సెస్ వచ్చినా మా అందరిదిగా భావించి ఆనందిస్తా. ఒకరి కష్టం వృథా కావాలని ఎప్పుడూ కోరుకోను. జీవిత పాఠాలు నేర్చుకోవాలి అనుకుంటాను.. కానీ, కష్టానికి ప్రతిఫలం రాకుండా ఉండాలని ఎప్పుడూ కోరుకోను. ఎందుకంటే ఈ రంగంలో ఎన్ని ఇబ్బందులు ఉంటాయో నాకు తెలుసు. ఒక ఆర్టిస్ట్‌గా వాళ్లకు సలహాలు ఇస్తాను. 'మిరాయ్' సక్సెస్‌ను ఎంజాయ్ చేయమని మొన్న కలిసినప్పుడు కూడా మనోజ్‌కు చెప్పానని అన్నారు. ఒక కుటుంబంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరూ నలిగిపోతారు. అలా జరగదు అని చెప్పడం అబద్ధం. కానీ, మేము ఉండేది అద్దాల మేడలో.. ఏం చెప్పినా తల, తోక కట్ చేసి వాళ్లకు నచ్చినట్లు- రాసుకునే రోజులివి. అలాంటప్పుడు సైలెంట్‌గా ఉండడమే ఉత్తమం అని నాకు అనిపించింది. అందుకే మౌనంగా ఉన్నాను. గతంలో ఏది ఒప్పు, ఏది తప్పు అని ఆలోచించేదాన్ని. ఇప్పుడు అలా ఆలోచించడం లేదు. దీని వల్ల నేను ఆనందంగా ఉంటానా, బాధపడతానా అని ఆలోచిస్తున్నాను. జీవితంలో ఏదైనా మనకు ఒక పాఠం నేర్పడానికే వస్తుంది. ఏది జరిగినా మౌనంగా ఆలోచిస్తే ప్రశాంతత లభిస్తుందని మంచు లక్ష్మి చెప్పారు.

## యూఏఈపై పాక్ ఘన విజయం

**గ్రూపు-ఏ నుంచి సూపర్-4కి చేరిన రెండో జట్టు**

ఆసియా కప్ సూపర్-4లోకి పాకిస్తాన్ దూసుకెళ్లింది. బుధవారం ఆతిథ్య యూఏఈతో జరిగిన మ్యాచ్ లో 41 పరుగులతో ఘన విజయం సాధించింది. మ్యాచ్ ను బాయ్ కాట్ చేస్తామంటూ పలు హెచ్చరికల మధ్య కాస్త లేట్ గా ఈ మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాక్.. షరమాములుగానే బ్యాటింగ్ వైఫల్యం కనిపించింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 146 పరుగులు చేసింది. వన్ డౌన్ బ్యాటర్ ఫఖార్ జమాన్ సూపర్బ్ ఫిఫ్టీ (36 బంతుల్లో 50, 2 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో జునైద్ సిద్ధిఖీ నాలుగు వికెట్లతో పాక్ బ్యాటింగ్ ను వణికించాడు. అనంతరం ఛేజింగ్ లో 17.4 ఓవర్లలోనే 105 పరుగులకు యూఏఈ ఆలౌటైంది. వికెట్ కీపర్ బ్యాటర్ రాహుల్ చోప్రా (35) టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో షాషిన్ షా ఆఫ్రిదీ, హరీస్ రౌఫ్, అబ్రార్ అహ్మద్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఈ విజయంతో గ్రూపులో రెండేసి విజయాలతో భారత్ తోపాటు పాక్ కూడా సూపర్-4కు చేరుకుంది. ఒమన్ ఇప్పటికే నాకౌట్ అవగా, తాజాగా యూఏఈ కూడా ఇంటిముఖం పట్టింది. దీంతో గ్రూప్-ఏ నుంచి సూపర్-4కి చేరే జట్లు ఖరరవగా, గురువారం ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక జట్ల మధ్య జరిగే మ్యాచ్ తో గ్రూప్-బిలో సూపర్-4కు చేరే జట్లపై స్పష్టత వస్తుంది. బౌలింగ్ కు అనుకూలమైన పిచ్ పై టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన పాక్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగలింది. టోర్నీలో వరుసగా మూడో మ్యాచ్ లోనూ ఓపెనర్ సయూమ్ అయూబ్ డకౌటయ్యాడు. మరో ఓపెనర్ షాహిబ్ జాదా ఫర్హాన్ (5) కూడా తర్వగా పెవిలియన్ కు చేరాడు. ఈ దశలో ఫఖార్, కెప్టెన్ సల్మాన్ ఆఘా (20) తో కలిసి ఇన్నింగ్స్ ను నిర్మించాడు. దూకుడుగా ఆడిన జమాన్.. 35 బంతుల్లోనే ఫిఫ్టీ చేశాడు. అయితే వీరిద్దరూ ఔటయ్యాక పాక్ ఇన్నింగ్స్ గతి తప్పింది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి, కష్టాల్లో పడింది. చివర్లో మమ్మద్ హరీస్ (18), షాహిన్ ఆఫ్రిది (29 నాటౌట్) బ్యాట్ ఝుళిపించడంతో పాక్ సవాలు విసరగలిగే స్కోరును సాధించింది. మిగతా బౌలర్లలో సమర్జిత్ సింగ్ మూడు వికెట్లు తీశాడు. పాక్ పై ఇప్పటికే రెండు విజయాలు సాధించిన ఉత్సాహంలో ఉన్న యూఏఈ.. ఛేజింగ్ ను ఆత్మ విశ్వాసంతో ప్రారంభించింది. ఓపెనర్లు అలీషన్ షర్ఫు (12), కెప్టెన్ మహ్మద్ వసీమ్ (14) మంచి ఆరంభాన్నే ఇచ్చారు. అయితే వీరిద్దరూ ఔటయ్యాక, చోప్రాతోపాటు ధ్రువ్ పరాశర్ (20) కాస్త పోరాడారు. అయితే కీలక సమయాల్లో పాక్ బౌలర్లు వికెట్లు తీయడంతో టార్గెట్ కు చాలా దూరంలోనే యూఏఈ ఆగిపోయింది.

# సెప్టెంబర్ సినిమాలకు కలసి వచ్చింది

**కిష్కింధపురి సక్సెస్ మీట్‌లో అనిల్ రావిపూడి**




ఈ సెప్టెంబర్‌లో థియేటర్‌లు కళకళలాడుతున్నాయని అనిల్ రావిపూడి పేర్కొన్నారు. ఇది సక్సెస్‌ఫుల్ సెప్టెంబర్ అన్నారు. వరుస సినిమాలతో పండగ వాతావరణం నెలకొందని.. ఇదే కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కిష్కింధపురి' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఆడియన్స్‌కు ధన్యవాదాలు చెబుతూ టీమ్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు దర్శకుడు అనిల్ రావిపూడి, బాబీ, అనుదీప్, వశిష్ఠలతో పాటు- హీరో సాయి దుర్గా తేజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హారర్ సినిమాలు ఎలా ఉన్నా అందరూ ఆదరణ సొంతం చేసుకుంటాయని అందరూ అనుకుంటారు. కానీ, వాటిలో కంటెంట్ ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వాళ్ల నాన్న ఎంత పెద్ద నిర్మాతో అందరికీ తెలిసిందే. అయినా సాయి మాత్రం ఏ సినీ నేపథ్యం లేనట్లు- కష్టపడుతుంటాడు. అనిల్ రావిపూడి- చిరంజీవి కాంబినేషన్‌లో రానున్న సినిమాలో కొన్ని సన్నివేశాలు చూశాను. చాలా బాగున్నాయి. కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది. ఈ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న నిర్మాత సాహు గారపాటి.. సంక్రాంతికి చిరంజీవి చిత్రంతో మరోసారి మంచి ఫలితాలు చూస్తారని బాబీ నమ్మకంగా చెప్పారు.తెలుగు సినిమాలకు థియేటర్‌లలో జనాలు రావడం లేదని ఈ మధ్య కామెంట్స్ వినిపించాయి. కానీ, సెప్టెంబర్‌ను మాత్రం ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకున్నారు. సాయి దుర్గాతేజ్ అంటే నాకు చాలా ఇష్టం. ఒక బ్రదర్‌గా ఆయన ఎప్పుడూ నాకు తోడున్నారని సాయి శ్రీనివాస్ తెలిపారు.




# కల్కి-2 నుంచి తప్పుకున్న దీపిక

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' పార్ట్-2 నుంచి దీపక తప్పుకున్నారు. గతేడాది విడుదలైన ఈ చిత్రం భారతీయ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చి ఎన్నో అవార్డులను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు- ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీ టీమ్ సడెన్ షాక్ ఇచ్చింది. దీని సీక్వెల్‌లో దీపికా పదుకొణె నటించడం లేదని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. 'కల్కి' సీక్వెల్‌లో దీపిక భాగం కాదని అధికారికంగా తెలియజేస్తున్నాం. తొలి భాగం కోసం ఆమెతో సుదీర్ఘ ప్రయాణం చేసినప్పటికీ రెండో పార్ట్‌లో భాగస్వామి కాలేకపోయింది. గొప్ప టీమ్‌తో కల్కి సీక్వెల్ మీ ముందుకు వస్తుంది. భవిష్యత్తులో దీపిక మంచి సినిమాలతో అలరించాలని కోరుకుంటున్నాం అని వైజయంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది. నిర్మాణ సంస్థ ప్రకటనతో అభిమానులు షాక్ అవుతున్నారు. గత కొన్ని రోజులుగా దీపికా పేరు నిత్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్న విషయం తెలిసిందే. ఇటీ-వల ఆమె ఓ భారీ ప్రాజెక్ట్ నుంచి వైదొలగినట్లు- కూడా వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఈ భారీ అప్‌కమింగ్ సినిమా నుంచి ఆమె వైదొలగడం చర్చనీయాంశంగా మారింది.

# పతకం లేకుండానే నిష్క్రమించిన అథ్లెట్లు

ప్రపంచ అథ్లెటిక్స్‌లో 2025 ఫైనల్స్?లో భారత జావెలిన్ త్రోయర్స్ నీరజ్ చోప్రా, సచిన్ యాదవ్ నిరాశపర్చారు. గురువారం జరిగిన ఫైనల్?లో అత్యుత్తమంగా ప్రదర్శన కనబర్చినప్పటికీ ఈ ఇద్దరూ పతకం లేకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించారు. సచిన్ ఆశలు రేకెత్తించినా, 4వ స్థానంలో నిలిచి త్రుటిలో పతకం చేజార్చుకున్నాడు. మరోవైపు నీరజ్ 8వ స్థానానికి పరిమితం అయ్యాడు. ఇక పారిస్ ఒలింపిక్స్? గోల్డ్ మెడల్ విజేత పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ కూడా పతకం లేకుండానే టోర్నీని ముగించాడు. అతడు 10వ స్థానానికి పరిమితం అయ్యాడు.స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా ఈ పోటీలో సాధించిన బెస్ట్ త్రో 84.03 మీటర్లు. దీంతో అతడు 8 ప్లేస్?కు పరిమితమై పతకం లేకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించాడు. అయితే 2021లో టోక్యో ఒలింపిక్స్ తర్వాత, నీరజ్ చోప్రా పతకం లేకుండా ఏ ఈవెంట్‌నూ ముగించలేదు. గత నాలుగేళ్లలో మెడల్ సాధించకుండా టోర్నీ నుంచి నీరజ్



నిష్క్రమించడం ఇదే తొలిసారి. అలాగే ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్ 10వ స్థానంలో నిలిచాడు.భారత మరో అథ్లెట్ సచిన్ యాదవ్ ఈ ప్రపంచ అథ్లెటిక్స్ పోటీలో నాలుగో స్థానంలో నిలిచి త్రుటిలో పతకం చేజార్చుకున్నాడు. 86.27 మీటర్లు వ్యక్తిగత అత్యుత్తమ త్రో విసిరాడు.

ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో జావెలిన్ త్రోలో గత విజేతల జాబితా ఇదే..


1983-హెల్సింకి(వేదిక)-డెట్లెఫ్ మైఖేల్ (తూర్పు జర్మనీ)
1987-రోమ్-సెప్పో రాటీ (ఫిన్లాండ్)
1991-టోక్యో-కిమ్మో కిన్నునెన్ (ఫిన్లాండ్)
1993-స్టట్‌గార్ట్-జాన్ జెలెజ్నీ (చెక్ రిపబ్లిక్)
1995-గోథెన్‌బర్గ్-జాన్ జెలెజ్నీ (చెక్ రిపబ్లిక్)
1997-ఏథెన్స్-మారియస్ కార్బెట్ (దక్షిణ ఆఫ్రికా)
1999- సెవిల్లే-అకీ పార్వియైనెన్ (ఫిన్లాండ్)
2001-ఎడ్మంటన్- జాన్ జెలెజ్నీ (చెక్ రిపబ్లిక్)
2003-సైంట్-డెనిస్- సెర్గీ మకరోవ్ (రష్యా)
2005-హెల్సింకి-ఆంద్రస్ వర్నిక్ (ఎస్టోనియా)
2007-ఒసాకా-టెరో పిట్‌కమాకీ (ఫిన్లాండ్)
2009-బెర్లిన్-ఆంద్రియాస్ థోర్కిల్డ్‌సెన్ (నార్వే)
2011-డేగు-మతియాస్ డి జోర్డో (జర్మనీ)
2013-మాస్కో-విటెజ్స్లావ్ వెసెలీ (చెక్ రిపబ్లిక్)
2015-బీజింగ్-జూలియస్ యెగో (కెన్యా)
2017-లండన్-జోహాన్నెస్ వెట్టర్ (జర్మనీ)
2019 -దోహా-ఆండర్సన్ పీటర్స్ (గ్రెనడా)
2022 -యూజీన్-ఆండర్సన్ పీటర్స్ (గ్రెనడా)
2023-బుడాపెస్ట్- నీరజ్ చోప్రా (భారత్)
2025-టోక్యో-కెషోర్న్ వాల్కాట్ (ట్రినిడాడ్ అండ్ టొబాగో)

# ఎఎన్నార్ 101 జయంతి స్పెషల్

- డక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం రీ-రిలీజ్
- థియేటర్లలో ఉచితంగా ప్రదర్శన

దివంగత అక్కినేని నాగేశ్వరరావు 101వ జయంతి సందర్భంగా అభిమానులకు ప్రత్యేక బహుమతి సిద్ధమైంది. ఆయన నటించిన సూపర్‌హిట్ క్లాసిక్ చిత్రాలు డాక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం మళ్లీ పెద్ద తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సినిమాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఎంపిక చేసిన థియేటర్లలో అది కూడా ఉచిత టిక్కెట్లతో ప్రదర్శించనున్నారు. ఇది నిజంగా అభిమానుల్లో విశేష ఆనందాన్ని కలిగిస్తోంది.

ఈ రెండు ప్రసిద్ధ చిత్రాలు సెప్టెంబర్ 20 నుంచి మళ్లీ రీ-రిలీజ్ అవుతున్నాయి. పెద్ద తెరపై ఏఎన్ఆర్ మాయాజాలాన్ని మళ్లీ ఆస్వాదించే అరుదైన అవకాశం ఇది. ఈ ప్రత్యేక ప్రదర్శనలకు టిక్కెట్లు- బుక్ మై షో లో ఉచిత రిజర్వేషన్ కోసం అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ఒంగోలు వంటి ప్రధాన నగరాల్లోని ప్రముఖ థియేటర్లలో ప్రదర్శనలు జరగనున్నాయి. వీటిలో వైజాగ్‌లో క్రాంతి థియేటర్, ఒంగోలులో స్వర్ణ ప్యాలెస్, విజయవాడలో కృష్ణ టాకీస్, అలాగే హైదరాబాద్‌లోని ఒక ప్రసిద్ధ థియేటర్ కూడా ఉన్నాయి. రాబోయే రోజుల్లో మరిన్ని కేంద్రాలను జోడించే అవకాశం ఉందని సమాచారం. ఏఎన్ఆర్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఆయన నటన, సిల్వర్ స్క్రీన్‌పై సృష్టించిన మాయాజాలాన్ని అభిమానులు మరోసారి ఆస్వాదించనున్నారు. అభిమానులు తమ తమ నగరాల్లోని థియేటర్లకు వెళ్లి, కుటుంబసభ్యులతో కలిసి ఈ క్లాసిక్ సినిమాలను చూసి ఆనందించాలని పిలుపునిచ్చారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609